

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# మతసామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్

**-ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు**

**జహీరాబాద్, మే 3, ప్రభాతవార్త:** మతసామరస్యాన్ని పెంపొందించేందుకు ఈద్ మీలాప్‌లు దోహదం చేస్తున్నాయని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. పట్టణంలోని ఇస్లామిక్ సెంటర్‌లో జమాతే ఇస్లాం హింద్ జహీరాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈద్ ముబారక్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. హైద్రాబాద్‌లో ప్రజలు ఒకరి మతాలను మరొకరు గౌరవిస్తూ స్నేహ భావాలతో మెలిగి గంగ తేహిదేద్ లాగా ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమీర్ మౌలానా హమీద్ మమహ్మద్ ఖాన్, రంజోల్ రాచయ్యస్వామి, అల్లీపూర్ మెథగిస్ట్ సెంటర్‌చర్చి డిప జాన్ వెస్లీ, సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్, జమాతే ఇస్లామిక్ హిందు వాఖ అధ్యక్షులు నజీమ్ గోరి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను కనిపెట్టిన సిఈఐఆర్



**రామచంద్రాపురం, మే 3, ప్రభాతవార్త:** పోగొట్టుకున్న ఫోన్‌ను సిఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించి కనిపెట్టిన సంఘటన రామచంద్రాపురం పోలీసు ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్‌లింగం, సబ్‌ఇన్స్‌పెక్టర్ నర్సింహాల కథనం ప్రకారం...ఏప్రిల్ 30న పోలీసు ఠాణా ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్‌లో వాహనంపై ఫోన్ పెట్టి పెట్రోల్ పోయించుకుంటుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌ను తస్కరించారన్నారు. బాధితుడు వెంటనే రామచంద్రాపురం పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించి బాధితుడి ఫోన్ వివరాలు పోర్టల్‌లో నమోదు చేసి పోయిన ఫోన్‌ను కనిపెట్టామన్నారు. బుధవారం బాధితుడికి ఫోన్‌ను అప్పగించామన్నారు. డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ తమ ఫోన్‌లను పోగొట్టు కుంటే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫోన్ వివరాలను నమోదు చేసుకోవాలని, సంబంధిత అధికారులు అట్టి ఫోన్‌ను కనిపెట్టి బాధితులకు అందచేస్తారన్నారు.



కేతకి ఆలయ ఆవరణలో రుద్రాభిషేకం పూజలు నిర్వహిస్తున్న మహారాష్ట్ర భక్తదంపతులు

## ఆలయంలో మహారాష్ట్ర దంపతుల రుద్రాభిషేకం

**ఝరాసంగం, మే 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటూ కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహారాష్ట్రకు చెందిన భక్త దంపతులు రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహారాష్ట్రకు చెందిన 35 మంది దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయంలోని శివపార్వతులను దర్శించుకున్నారు. పూజా కార్యక్రమంలో దిలీప్ బాబురావు బట్టేవార్, మాణిక్ బట్టేవార్, విక్రమ్, మాణిక్‌రావు, చెన్నైవర్, కేతకి ఆలయ కమిటి అధ్యక్షులు నీల వెంకటేశం, ధర్మకర్తలు ఎంపి నాగన్న, మల్లికార్జున్‌పాటిల్, లక్ష్మయ్య, సంగన్న ముదిరాజ్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా 20 నెమళ్లు మృతి



మృతి చెందిన నెమళ్లు

**చేర్యాల,మే 3, ప్రభాతవార్త:** చేర్యాల పట్టణం శివారు తహశీల్దారు కార్యాలయం కొద్ది దూరంలో ఉన్న వ్యవసాయ పొలాల్లో సుమారు 20కి పైగా నెమళ్లు మృతి చెందాయి. బుధవారం స్థానిక రైతు దాసరి అనిల్ కుమార్ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో ఫారెస్ట్ డిప్యూటి రేంజర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు అక్కడికి చేరుకుని నెమళ్లు చనిపోయిన ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వెటర్నరీ హాస్పిటల్‌కి తరలించి పోస్టుమార్టం నిర్వహించి శాంపిల్స్‌ని ఫోరెన్సిక్ ల్యాబ్‌కి పంపిస్తామన్నారు. అయితే నెమళ్లు తిరిగే ప్రదేశాల్లో అక్కడక్కడ కొద్దికొద్దిగ వడ్ల గింజలు చల్లినట్లు ఉన్నాయని అందులో విషగులికలేమైన ఎవరైన చల్లిఉంటారేమనని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫోరెన్సిక్ నివేదక అందిన తర్వాత నెమళ్లు మృతికి గల కారణాలు తెలుస్తాయని వెటర్నరీ డాక్టర్ విజయ్ సారధి తెలిపారు. అదే జరిగితే కారకులపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**పుల్కల్, మే 3, ప్రభాతవార్త:** మతిస్థిమిత్తం సరిగ్గా లేక పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన పుల్కల్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన బెస్త సాయికుమార్ (26) గత కొంత కాలంగా మతిస్థిమిత్తం సరిగ్గా లేక అవస్థలు పడుతూ వస్తున్నాడన్నారు. గ్రామంలో కొనసాగుతున్న పోచమ్మ జాతరకు వెళ్లి మద్యం సేవించి మద్యం మత్తులో పురుగుల మందును సేవించి ఇంటికి 9959449294 సెల్‌ఫోన్ ద్వార ఇంటికి ఫోన్ చేసి తాను పురుగుల మందును తాగినట్లు పేర్కొన్నాడన్నారు. విషయం తెలుసుకున్న మృతుడి తండ్రి బుఎస్త శ్రీనివాస్ కుంటుంబ సభ్యులతో కలిసి సాయికుమార్‌ను కారులో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే సాయికుమార్ మృతి చెందినట్లు డాక్టర్లు దృవీకరించారన్నారు.

## సమ్మర్ క్యాంపుకు వెల్దుర్తి జెడ్పీహెచ్‌ఎస్ ఎంపిక

**వెల్దుర్తి, మే3 ప్రభాతవార్త:**

మెదక్ జిల్లాలో సమ్మర్ క్యాంపు నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించడం జరిగిందని, అందులో భాగంగా జిల్లాలో మొత్తం 14 పాఠశాలలు ఎంపిక కాగా, అందులో వెల్దుర్తి ఉన్నత పాఠశాల ఎంపిక కావడం జరిగిందిన పాఠశాల పీడీ ప్రతాప్‌సింగ్ రాథోడ్ తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, అందులో విద్యార్థిని, విద్యార్థులకు కరాటేను నేర్పించడం జరుగుతుందన్నారు. పాఠశాల పీడీ ప్రతాప్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ కరాటే శారీరాక ధృడత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా, డీఈవో రాధాకృష్ణ, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, ఇతర అధికారులు క్యాంపు నిర్వహించడం జరిగింది. మండలంలో 8-18 సంవత్సరాల విద్యార్థులకు ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపు నిర్వహణకు మండల విద్యాధికారి యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్యలకు అప్పగించడం జరిగిందన్నారు. క్యాంపు పర్యవేక్షకులు నాగరాజు, జిల్లా స్పోర్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సకాలంలో వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వా రు తెలిపారు.



కరాటే సాధన చేస్తున్న విద్యార్థులు

# తడిసిన ధాన్యం.. అన్నదాతకు దిక్కెవరు?

**- మిల్లులో ధాన్యానికి కరువైన ప్లేసులు**
**- జిల్లాలో 30 పారా మిల్లులు.. గిడ్డంగులు లేక తిప్పలు**

**పాపన్నపేట, మే 3, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో అపారంగా నష్టపోయిన అన్నదాతల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మారింది. ధాన్యం తూకంలో సమస్య ఎక్కడ వచ్చినా బలయ్యేది మాత్రం రైతన్నలే. చేతికి అందివచ్చిన పంట ఈదురుగాలులతో, వడగండ్లతో కురిసిన వర్షానికి పంట నీటిపాలు కాగా, పంట కోసి నూర్పిడి చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించగా కేంద్రంలో సకాలంలో కనుగోలు చేయక అకాల వర్షానికి కేంద్రంలోనే పంట మొలకెత్తుతుండటంతో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మరిందని చెప్పడం అతిశయోక్తి కాదు. పారా మిలుల్లో సరిపడా గిడ్డంగులు లేకపోవడంతో మిల్లుకు వచ్చిన ధాన్యం ఆవరణలో ధాన్యం నిల్వ బస్తాలతో దర్శనమిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకున్న ధాన్యం మిల్లులకు చేరాక అధికారులు ట్రంక్ షీట్ చేర్చిన తరువాతే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు క్రెడిట్ అవుతుంది.

**నిల్వలు ఇలా.. గిడ్డంగులు లేనిదే ఎలా...**

మెతుకు సీమగా విరాజిల్లుతున్న మెదక్ జిల్లాలో ప్రతి సంవత్సరం సుమారుగా 5లక్షల టన్నుల వరి ధాన్యం పండుతుంది. జిల్లాలో 135 వరక బాయిల్డ్, రా రైస్ మిల్లులు ఉండగా అందులో 12 మిల్లులు పనిచేయకుండా ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల నుంచి కొన్న వరి ధాన్యాన్ని మిల్లుల్లో ఆడించి ప్రభుత్వానికి సరఫరా చేస్తూ ఉంటారు. మిల్లులో సరిపోవు గిడ్డంగులు లేక అధికారుల ఒత్తిడి మేరకు ధాన్యం తీసుకుని ఎక్కడ పడతే అక్కడ (రక్షణ లేకుండా) వదిలేస్తున్నారు. 123 మిల్లుల్లో 11లక్షల 98వేల 258 క్వింటాళ్ల ధాన్యం రాశులు పేరుకుపోయినట్లు తెలుస్తోంది. రైస్ మిల్లులు సరఫరా చేసిన బియ్యం బస్తాలను వ్యవసాయ మార్కెట్ కమిటి గిడ్డంగుల్లో భద్రపరుస్తున్నారు.





మిల్లుల వద్ద పేరుకు పోయిన వరి ధాన్యం బస్తాలు (ఇన్‌సెట్)లో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం మొలకెత్తుతున్న దృశ్యం

**పక్క జిల్లాలకు కేటాయించడమే శరణ్యం**

అన్నదాతలు అమ్ముకున్న వరి ధాన్యంతో ప్రయోజనం పొందేందుకు వరి ధాన్యాన్ని జిల్లాలోని పార మిల్లులతో పాటు పక్కనే గల జిల్లాల మిల్లులకు సరఫరా చేయాల్సిన అవసరం ఉందని చెప్పవచ్చు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి మెదక్‌కు ఆనుకుని ఉన్న జిల్లాలకు కొనుగోలు కేంద్రాల నుంచి వరి ధాన్యంను సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**వారం రోజులుగా పడిగాపులు కాస్తున్నాం**
**పాపన్నపేట, రైతు సుంకరి కిష్టయ్య**

కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యం తీసుకువచ్చి వారం గడిచినా కేంద్రంలో వరిని కొనుగోలు చేసే పరిస్థితి లేదని, వారం రోజులుగా కేంద్రం వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి దాపురించిందని పాపన్నపేటకు చెందిన రైతు సుంకరి కిష్టయ్య విచారం వ్యక్తం చేశారు.

**పక్క జిల్లాల మిల్లులకు సరఫరా చేయాలి**
**జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి**

వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాసుకుంటూ అవస్థలు పడుతున్నారని, మిల్లుల్లో సకాలంలో ధాన్యం బస్తాలను దింపేసుకుంటే సమస్య కొంత వరకు తీరే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి సూచిస్తున్నారు. పక్క జిల్లాలోని మిల్లులకు వరి ధాన్యం బస్తాలను సరఫరా చేస్తే రైతుల ఇబ్బందులు పరిష్కారం అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వరి ధాన్యం అమ్ముకున్న రైతులు పాట్లు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభాకర్‌రెడ్డి సూచించారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది



లక్ష్మీదేవునిపల్లిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల గృహ ప్రవేశాలు చేయిస్తున్న మంత్ర హరీష్‌రావు

**పామాయిల్ తోటల పెంపుపై రైతులు మొగ్గు చూపాలి : మంత్రి హరీష్‌రావు**



నంగునూర్‌లో తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

**నంగునూర్, మే 3, ప్రభాతవార్త :** వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మండల పరిధిలోని కోనాయిపల్లిలో దుద్దెడ-బందారం, కోనాయిపల్లి, ముంద్రాయి గ్రామాలను కలుపుతూ వెళ్లే డబుల్ రోడ్డు లైన్ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం సిఎం కెసిఆర్ సెంటిమెంట్ ఆలయమైన కోనాయిపల్లి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంగునూర్‌లో నూతనంగా నిర్మించిన మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయం, ఇరిగేషన్ గెస్ట్ హౌస్‌లను ఆయన ప్రారంభించారు. అలాగే బట్టర్ ఫ్లై లైట్లు, నాలుగు లైన్ల రహదారి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నంగునూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. అకాల వర్షంతో పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు పామాయిల్ తోటల పెంపకంపై మొగ్గ చూపాలన్నారు. పామాయిల్ తోటల పెంపకంతో అధిక అదాయం వస్తుందన్నారు. నంగునూర్‌లో రూ.37 కోట్లతో అభి వృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. 200 కోట్లతో మండలంలోని నర్మెటలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తం 80 వేల ఎకరాలలో అకాల వర్షంతో పంటలు నష్టపోయినట్లు తెలి పారు. యాసంగిలో ఒక నెల ముందే వరి సాగు చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలన్నారు. ఆయిల్ ఫామ్ కోసం బడ్జెట్‌లో రూ. వెయ్యి కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. సిద్దిపేట తరహాలో నంగునూర్‌లో బటర్ ఫ్లైలైట్లు, నాలుగు లైన్ల రహదారి ఏర్పాటు చేయడం జరగుతుందన్నారు. నంగునూర్ మీదుగా వెళ్తున్న ఔటర్ రింగ్ రోడ్డుతో నంగునూర్ దశా దిశ మారుతుందన్నారు. మండుటెండల్లో సైతం రైతులకు సాగు నీరు అందించిన ఘతన సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, అర్డీఓ అనంతరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు జాప అరుణదేవి,ఉమా, శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, అనగోని లింగంగౌడ్, ఎల్లంకిమహిపాల్‌రెడ్డి, కోల రమేష్‌గౌడ్,పురేందర్,రామచంద్రారెడ్డి, కోల సునీత మహేందర్‌గౌడ్,బెదురు తిరుపతి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

**ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీర్చుకోలేనిది**

ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీర్చుకోలేనిదని..సిద్దిపేట నియోజకవర్గ ప్రజల కోసం ఎంతైనా కష్టపడుతానని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూమ్ గృహ ప్రవేశాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి లబ్దిదారుడు కొత్తింట్లో గృహ ప్రవేశాలు చేయిస్తున్న మంత్రి హరీష్‌రావు మిఠాయిలు తినిపిస్తూ సంతోషం వ్యక్తం చేశా రు. అనంతరం లబ్దిదారులకు పట్టా సర్టిఫికెట్లు అందించి మాట్లాడారు. రూపాయి ఖర్చు లేకుండా డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అంతకు ముందు రాఘవాపూర్ హైలెవల్ బ్రిడ్జి పునర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**తొగుట, మే 3, ప్రభాతవార్త :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చిక్కుడు చంద్రం అన్నారు. మండల పరిధిలోని తుక్కాపూర్‌లో ఐకెపి, సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. అకాల వర్షం మూలంగా తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఐకెపి, సొసైటీ సిబ్బంది, హమాలీ కార్మికులు లింగాల శ్రీలత స్వామి, బోయిన బాలరాజు, బరెంకుల భవాని రవి, లింగాల భవాని, లక్ష్మీ, మానస, రేణుక, కరుణాకర్, రమేష్, కనకయ్య, కరుణాకర్, శీను, సంజీవులు, ఐలయ్య, యాదయ్య, రైతులు అంజిరెడ్డి, ఎల్లయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**గుడికందులలో..**

అధికారులు సమన్వయంతో పని చేసి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి, ఎఎంసి చైర్మన్ దోమల కొమురయ్యలు అన్నారు. మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా 17 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఐకెసి ద్వారా 12, సొసైటీ ద్వారా 5 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధరపొందాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగనిగళ్ల మల్లయ్య, ఎఎంసి డైరెక్టర్ బాలర్‌రెడ్డి, వార్డు సభ్యులు పర్శరాములు, నాయకులు చింత బైరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట నుంచి షోలాపూర్‌కు డీలక్స్ సర్వీస్ బస్సులు ప్రారంభం**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

పెరుగుతున్న అవసరాలు,ప్రజా సౌకర్యార్థం ప్రయాణీకులను తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేర వేదయంతో పాటు రద్దీకి అనుగుణంగా నూతన డీలక్స్ సర్వీస్ బస్సులను అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆర్టీసి డిపో అధ్వర్యంలో సిద్దిపేట వయా షోలాపూర్ వరకు మూడు నూతన డీలక్స్ సర్వీసు బస్సులను బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోలాపూర్ వెళ్లే ప్రయాణీకులు అందరూ అధునాతన బస్సు సౌకర్యాన్ని వినియోగించుకొని సౌకర్యవంతమైన తక్కువ సమయంలో గమ్యస్థానం చేరుకునే బస్సులో ప్రయాణించి ప్రయాణ అనుభూతిని పొందాలన్నారు. సిద్దిపేట నుంచి మరో 5 డీలక్స్ బస్సులు వచ్చే వారం రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. సిద్దిపేట నుంచి సికింద్రాబాద్, జహీరాబాద్, ఉమ్మాబాద్, ఉమర్గ, నల్‌దుర్గ్ మీదుగా షోలాపూర్‌కు బస్సులు నడుస్తాయన్నారు. నూతన డీలక్స్ సర్వీస్ బస్సులు సిద్దిపేట నుంచి ప్రతి రోజు ఉయదం 6.30కి అలాగే సాయంత్రం 6.20కి షోలాపూర్ బయలు దేరుతాయన్నారు. షోలాపూర్ నుంచి సిద్దిపేటకు ఉదయం 7.30 అలాగే రాత్రి 10 గంటలకు బయలు దేరుతాయన్నారు. షోలాపూర్ వెళ్లే బస్సులు అన్‌లైన్ ద్వారా వెబ్ సైటులో టిక్కెట్లు బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, అర్టీఏ సభ్యులు ఇర్షద్‌హుస్సేన్, అర్టీసి అర్ఎం సుదర్శన్, డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





షోలాపూర్ డీలక్స్ సర్వీసు బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు



వాహనదారులకు హెల్మెట్లను అందిస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : ఎస్పీ

**పెద్దశంకరంపేట, మే3 ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో రక్షణగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. బుధవారం కోలపల్లి టోల్ ప్లాజా వద్ద క్యాబ్ హవేస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనదారులకు ఉచిత హెల్మెట్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అధిక మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లనే సంభవి స్తున్నాయని తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో 50 మంది హత్యకు గురై చనిపోగా, రోడ్డు ప్రమాదాల్లో మాత్రం దానికి 5 రెట్లు ఎక్కువగా 256 మంది మరణించారని గుర్తు చేశారు. ద్వి చక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఆమె సూచించారు. అదేవిధంగా అతివేగం, త్రిబుల్ డ్రైవింగ్ ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని పేర్కొన్నారు. వాహనదారుల నిర్లక్ష్యం మూలంగానే ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబ సభ్యుల బాధలు వర్ణనా తీతం అని తెలిపారు. జాతీయ రహదారులపై వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ క్రాస్ చేయకుండా అండర్ పాస్‌లను వినియోగించుకోవాలని ఆమె సూచించారు.అనంతరం వాహనదా రులకు ఉచిత హెల్మెట్‌లను అందించారు.అల్లాదుర్గం సీఐ జార్జ్, శంకరంపేట, అల్లాదుర్గం, టేక్మాల్ ఎస్ఐలు బాలరాజు, ప్రవీ ణ్‌రెడ్డి, రమేష్, క్యాబ్ హైవేస్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్‌రెడ్డి, రీజనల్ ఇంజనీర్ విజయరాజు, ఇన్సిడెంట్ మేనేజర్ మొయినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్

**-ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు**

**జహీరాబాద్, మే 3, ప్రభాతవార్త:** మతసామరస్యాన్ని పెంపొందించేందుకు ఈద్ మీలాప్‌లు దోహదం చేస్తున్నాయని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. పట్టణంలోని ఇస్లామిక్ సెంటర్‌లో జమాతే ఇస్లాం హింద్ జహీరాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈద్ ముబారక్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. హైద్రాబాద్‌లో ప్రజలు ఒకరి మతాలను మరొకరు గౌరవిస్తూ స్నేహ భావాలతో మెలిగి గంగ తేహిదేద్ లాగా ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమీర్ మౌలానా హమీద్ మమహ్మద్ ఖాన్, రంజోల్ రాచయ్యస్వామి, అల్లీపూర్ మెథగిస్ట్ సెంటర్‌చర్చి డిప జాన్ వెస్లీ, సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్, జమాతే ఇస్లామిక్ హిందు వాఖ అధ్యక్షులు నజీమ్ గోరి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.




# పోగొట్టుకున్న ఫోన్‌ను కనిపెట్టిన సిఈఐఆర్



**రామచంద్రాపురం, మే 3, ప్రభాతవార్త:** పోగొట్టుకున్న ఫోన్‌ను సిఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించి కనిపెట్టిన సంఘటన రామచంద్రాపురం పోలీసు ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్‌లింగం, సబ్‌ఇన్స్‌పెక్టర్ నర్సింహాల కథనం ప్రకారం...ఏప్రిల్ 30న పోలీసు ఠాణా ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్‌లో వాహనంపై ఫోన్ పెట్టి పెట్రోల్ పోయించుకుంటుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌ను తస్కరించారన్నారు. బాధితుడు వెంటనే రామచంద్రాపురం పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించి బాధితుడి ఫోన్ వివరాలు పోర్టల్‌లో నమోదు చేసి పోయిన ఫోన్‌ను కనిపెట్టామన్నారు. బుధవారం బాధితుడికి ఫోన్‌ను అప్పగించామన్నారు. డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ తమ ఫోన్‌లను పోగొట్టు కుంటే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫోన్ వివరాలను నమోదు చేసుకోవాలని, సంబంధిత అధికారులు అట్టి ఫోన్‌ను కనిపెట్టి బాధితులకు అందచేస్తారన్నారు.



కేతకి ఆలయ ఆవరణలో రుద్రాభిషేకం పూజలు నిర్వహిస్తున్న మహారాష్ట్ర భక్తదంపతులు

## ఆలయంలో మహారాష్ట్ర దంపతుల రుద్రాభిషేకం

**ఝరాసంగం, మే 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటూ కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహారాష్ట్రకు చెందిన భక్త దంపతులు రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహారాష్ట్రకు చెందిన 35 మంది దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయంలోని శివపార్వతులను దర్శించుకున్నారు. పూజా కార్యక్రమంలో దిలీప్ బాబురావు బట్టేవార్, మాణిక్ బట్టేవార్, విక్రమ్, మాణిక్‌రావు, చెన్నైవర్, కేతకి ఆలయ కమిటి అధ్యక్షులు నీల వెంకటేశం, ధర్మకర్తలు ఎంపి నాగన్న, మల్లికార్జున్‌పాటిల్, లక్ష్మయ్య, సంగన్న ముదిరాజ్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా 20 నెమళ్లు మృతి



మృతి చెందిన నెమళ్లు

**చేర్యాల,మే 3, ప్రభాతవార్త:** చేర్యాల పట్టణం శివారు తహాశీల్దారు కార్యాలయం కొద్ది దూరంలో ఉన్న వ్యవసాయ పొలాల్లో సుమారు 20కి పైగా నెమళ్లు మృతి చెందాయి. బుధవారం స్థానిక రైతు దాసరి అనిల్ కుమార్ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో ఫారెస్ట్ డిప్యూటి రేంజర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు అక్కడికి చేరుకుని నెమళ్లు చనిపోయిన ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వెటర్నరీ హాస్పిటల్‌కి తరలించి పోస్టుమార్టం నిర్వహించి శాంపిల్స్‌ని ఫోరెన్సిక్ ల్యాబ్‌కి పంపిస్తామన్నారు. అయితే నెమళ్లు తిరిగే ప్రదేశాల్లో అక్కడక్కడ కొద్దికొద్దిగ వడ్ల గింజలు చల్లినట్లు ఉన్నాయని అందులో విషగులికలేమైన ఎవరైన చల్లిఉంటారేమనని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫోరెన్సిక్ నివేదక అందిన తర్వాత నెమళ్లు మృతికి గల కారణాలు తెలుస్తాయని వెటర్నరీ డాక్టర్ విజయ్ సారధి తెలిపారు. అదే జరిగితే కారకులపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**పుల్కల్, మే 3, ప్రభాతవార్త:** మతిస్థిమిత్తం సరిగ్గా లేక పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన పుల్కల్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన బెస్త సాయికుమార్ (26) గత కొంత కాలంగా మతిస్థిమిత్తం సరిగ్గా లేక అవస్థలు పడుతూ వస్తున్నాడన్నారు. గ్రామంలో కొనసాగుతున్న పోచమ్మ జాతరకు వెళ్లి మద్యం సేవించి మద్యం మత్తులో పురుగుల మందును సేవించి ఇంటికి 9959449294 సెల్‌ఫోన్ ద్వార ఇంటికి ఫోన్ చేసి తాను పురుగుల మందును తాగినట్లు పేర్కొన్నాడన్నారు. విషయం తెలుసుకున్న మృతుడి తండ్రి బుఎస్త శ్రీనివాస్ కుంటుంబ సభ్యులతో కలిసి సాయికుమార్‌ను కారులో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే సాయికుమార్ మృతి చెందినట్లు డాక్టర్లు దృవీకరించారన్నారు.

## సమ్మర్ క్యాంపుకు వెల్దుర్తి జెడ్పీహెచ్ఎస్ ఎంపిక

**వెల్దుర్తి, మే3 ప్రభాతవార్త:**

మెదక్ జిల్లాలో సమ్మర్ క్యాంపు నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించడం జరిగిందని, అందులో భాగంగా జిల్లాలో మొత్తం 14 పాఠశాలలు ఎంపిక కాగా, అందులో వెల్దుర్తి ఉన్నత పాఠశాల ఎంపిక కావడం జరిగిందిన పాఠశాల పీడీ ప్రతాప్‌సింగ్ రాథోడ్ తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, అందులో విద్యార్థిని, విద్యార్థులకు కరాటేను నేర్పించడం జరుగుతుందన్నారు. పాఠశాల పీడీ ప్రతాప్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ కరాటే శారీరాక ధృడత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా, డీఈవో రాధాకృష్ణ, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, ఇతర అధికారులు క్యాంపు నిర్వహించడం జరిగింది. మండలంలో 8-18 సంవత్సరాల విద్యార్థులకు ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపు నిర్వహణకు మండల విద్యాధికారి యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్యలకు అప్పగించడం జరిగిందన్నారు. క్యాంపు పర్యవేక్షకులు నాగరాజు, జిల్లా స్పోర్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సకాలంలో వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వా రు తెలిపారు.



కరాటే సాధన చేస్తున్న విద్యార్థులు

# తడిసిన ధాన్యం.. అన్నదాతకు దిక్కెవరు?

**- మిల్లులో ధాన్యానికి కరువైన ప్లేసులు**
**- జిల్లాలో 30 పారా మిల్లులు.. గిడ్డంగులు లేక తిప్పలు**





మిల్లుల వద్ద పేరుకు పోయిన వరి ధాన్యం బస్తాలు (ఇన్‌సెట్)లో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం మొలకెత్తుతున్న దృశ్యం

**పాపన్నపేట, మే 3, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో అపారంగా నష్టపోయిన అన్నదాతల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మారింది. ధాన్యం తూకంలో సమస్య ఎక్కడ వచ్చినా బలయ్యేది మాత్రం రైతన్నలే. చేతికి అందివచ్చిన పంట ఈదురుగాలులతో, వడగండ్లతో కురిసిన వర్షానికి పంట నీటిపాలు కాగా, పంట కోసి నూర్పిడి చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించగా కేంద్రంలో సకాలంలో కనుగోలు చేయక అకాల వర్షానికి కేంద్రంలోనే పంట మొలకెత్తుతుండటంతో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మరిందని చెప్పడం అతిశయోక్తి కాదు. పారా మిలుల్లో సరిపడా గిడ్డంగులు లేకపోవడంతో మిల్లుకు వచ్చిన ధాన్యం ఆవరణలో ధాన్యం నిల్వ బస్తాలతో దర్శనమిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకున్న ధాన్యం మిల్లులకు చేరాక అధికారులు ట్రంక్ షీట్ చేర్చిన తరువాతే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు క్రెడిట్ అవుతుంది.

**నిల్వలు ఇలా.. గిడ్డంగులు లేనిదే ఎలా...**

మెతుకు సీమగా విరాజిల్లుతున్న మెదక్ జిల్లాలో ప్రతి సంవత్సరం సుమారుగా 5లక్షల టన్నుల వరి ధాన్యం పండుతుంది. జిల్లాలో 135 వరక బాయిల్డ్, రా రైస్ మిల్లులు ఉండగా అందులో 12 మిల్లులు పనిచేయకుండా ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల నుంచి కొన్న వరి ధాన్యాన్ని మిల్లుల్లో ఆడించి ప్రభుత్వానికి సరఫరా చేస్తూ ఉంటారు. మిల్లులో సరిపోవు గిడ్డంగులు లేక అధికారుల ఒత్తిడి మేరకు ధాన్యం తీసుకుని ఎక్కడ పడతే అక్కడ (రక్షణ లేకుండా) వదిలేస్తున్నారు. 123 మిల్లుల్లో 11లక్షల 98వేల 258 క్వింటాళ్ల ధాన్యం రాశులు పేరుకుపోయినట్లు తెలుస్తోంది. రైస్ మిల్లులు సరఫరా చేసిన బియ్యం బస్తాలను వ్యవసాయ మార్కెట్ కమిటి గిడ్డంగుల్లో భద్రపరుస్తున్నారు.

**పక్క జిల్లాలకు కేటాయించడమే శరణ్యం**

అన్నదాతలు అమ్ముకున్న వరి ధాన్యంతో ప్రయోజనం పొందేందుకు వరి ధాన్యాన్ని జిల్లాలోని పార మిల్లులతో పాటు పక్కనే గల జిల్లాల మిల్లులకు సరఫరా చేయాల్సిన అవసరం ఉందని చెప్పవచ్చు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి మెదక్‌కు అనుకుని ఉన్న జిల్లాలకు కొనుగోలు కేంద్రాల నుంచి వరి ధాన్యంను సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**వారం రోజులుగా పడిగాపులు కాస్తున్నాం**
**పాపన్నపేట, రైతు సుంకరి కిష్టయ్య**

కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యం తీసుకువచ్చి వారం గడిచినా కేంద్రంలో వరిని కొనుగోలు చేసే పరిస్థితి లేదని, వారం రోజులుగా కేంద్రం వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి దాపురించిందని పాపన్నపేటకు చెందిన రైతు సుంకరి కిష్టయ్య విచారం వ్యక్తం చేశారు.

**పక్క జిల్లాల మిల్లులకు సరఫరా చేయాలి**
**జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి**

వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాసుకుంటూ అవస్థలు పడుతున్నారని, మిల్లుల్లో సకాలంలో ధాన్యం బస్తాలను దింపేసుకుంటే సమస్య కొంత వరకు తీరే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి సూచిస్తున్నారు. పక్క జిల్లాలోని మిల్లులకు వరి ధాన్యం బస్తాలను సరఫరా చేస్తే రైతుల ఇబ్బందులు పరిష్కారం అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వరి ధాన్యం అమ్ముకున్న రైతులు పాట్లు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభాకర్‌రెడ్డి సూచించారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**పామాయిల్ తోటల పెంపుపై రైతులు మొగ్గు చూపాలి : మంత్రి హరీష్‌రావు**



నంగునూర్‌లో తహాశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు



లక్ష్మీదేవునిపల్లిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల గృహ ప్రవేశాలు చేయిస్తున్న మంత్ర హరీష్‌రావు

**నంగునూర్, మే 3, ప్రభాతవార్త :** వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మండల పరిధిలోని కోనాయిపల్లిలో దుద్దెడ-బందారం, కోనాయిపల్లి, ముండ్రాయి గ్రామాలను కలుపుతూ వెళ్లే డబుల్ రోడ్డు లైన్ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం సిఎం కెసిఆర్ సెంటిమెంట్ ఆలయమైన కోనాయిపల్లి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంగునూర్‌లో నూతనంగా నిర్మించిన మండల పరిషత్, తహాశీల్దార్ కార్యాలయం, ఇరిగేషన్ గెస్ట్ హౌస్‌లను ఆయన ప్రారంభించారు. అలాగే బట్టర్ ఫ్లై లైట్లు, నాలుగు లైన్ల రహదారి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నంగునూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షంతో పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు పామాయిల్ తోటల పెంపకంపై మొగ్గు చూపాలన్నారు. పామాయిల్ తోటల పెంపకంతో అధిక అదాయం వస్తుందన్నారు. నంగునూర్‌లో రూ.37 కోట్లతో అభి వృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. 200 కోట్లతో మండలంలోని నర్మెటలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తం 80 వేల ఎకరాలలో అకాల వర్షంతో పంటలు నష్టపోయినట్లు తెలి పారు. యాసంగిలో ఒక నెల ముందే వరి సాగు చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలన్నారు. ఆయిల్ ఫామ్ కోసం బడ్జెట్‌లో రూ. వెయ్యి కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. సిద్దిపేట తరహాలో నంగునూర్‌లో బటర్ ఫ్లైలైట్లు, నాలుగు లైన్ల రహదారి ఏర్పాటు చేయడం జరగుతుందన్నారు. నంగునూర్ మీదుగా వెళ్తున్న ఔటర్ రింగ్ రోడ్డుతో నంగునూర్ దశా దిశ మారుతుందన్నారు. మండుటెండల్లో సైతం రైతులకు సాగు నీరు అందించిన ఘతన సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఆర్డీఓ అనంతరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు జాప అరుణదేవి,ఉమా, శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, అనగోని లింగంగౌడ్, ఎల్లంకిమహిపాల్‌రెడ్డి, కోల రమేష్‌గౌడ్,పురేందర్,రామచంద్రారెడ్డి, కోల సునీత మహేందర్‌గౌడ్,బెదురు తిరుపతి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

**ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీర్చుకోలేనిది**

ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీర్చుకోలేనిదని..సిద్దిపేట నియోజకవర్గ ప్రజల కోసం ఎంతైనా కష్టపడుతానని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూమ్ గృహ ప్రవేశాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి లబ్దిదారుడు కొత్తింట్లో గృహ ప్రవేశాలు చేయిస్తున్న మంత్రి హరీష్‌రావు మిఠాయిలు తినిపిస్తూ సంతోషం వ్యక్తం చేశా రు. అనంతరం లబ్దిదారులకు పట్టా సర్టిఫికెట్లు అందించి మాట్లాడారు. రూపాయి ఖర్చు లేకుండా డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అంతకు ముందు రాఘవాపూర్ హైలెవల్ బ్రిడ్జి పునర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**తొగుట, మే 3, ప్రభాతవార్త :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చిక్కుడు చంద్రం అన్నారు. మండల పరిధిలోని తుక్కాపూర్‌లో ఐకెపి, సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. అకాల వర్షం మూలంగా తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఐకెపి, సొసైటీ సిబ్బంది, హమాలీ కార్మికులు లింగాల శ్రీలత స్వామి, బోయిన బాలరాజు, బరెంకుల భవాని రవి, లింగాల భవాని, లక్ష్మీ, మానస, రేణుక, కరుణాకర్, రమేష్, కనకయ్య, కరుణాకర్, శీను, సంజీవులు, ఐలయ్య, యాదయ్య, రైతులు అంజిరెడ్డి, ఎల్లయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**గుడికందులలో..**

అధికారులు సమన్వయంతో పని చేసి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి, ఎఎంసి చైర్మన్ దోమల కొమురయ్యలు అన్నారు. మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా 17 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఐకెసి ద్వారా 12, సొసైటీ ద్వారా 5 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధరపొందాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగనిగళ్ల మల్లయ్య, ఎఎంసి డైరెక్టర్ బాలర్‌రెడ్డి, వార్డు సభ్యులు పర్శరాములు, నాయకులు చింత బైరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట నుంచి షోలాపూర్‌కు డీలక్స్ సర్వీస్ బస్సులు ప్రారంభం**
**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

పెరుగుతున్న అవసరాలు,ప్రజా సౌకర్యార్థం ప్రయాణీకులను తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేర వేడయంతో పాటు రద్దీకి అనుగుణంగా నూతన డీలక్స్ సర్వీస్ బస్సులను అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆర్టీసి డిపో అధ్వర్యంలో సిద్దిపేట వయా షోలాపూర్ వరకు మూడు నూతన డీలక్స్ సర్వీసు బస్సులను బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోలాపూర్ వెళ్లే ప్రయాణీకులు అందరూ అధునాతన బస్సు సౌకర్యాన్ని వినియోగించుకొని సౌకర్యవంతమైన తక్కువ సమయంలో గమ్యస్థానం చేరుకునే బస్సులో ప్రయాణించి ప్రయాణ అనుభూతిని పొందాలన్నారు. సిద్దిపేట నుంచి మరో 5 డీలక్స్ బస్సులు వచ్చే వారం రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. సిద్దిపేట నుంచి సికింద్రాబాద్, జహీరాబాద్, ఉమ్మాబాద్, ఉమర్గ, నల్‌దుర్గ్ మీదుగా షోలాపూర్‌కు బస్సులు నడుస్తాయన్నారు. నూతన డీలక్స్ సర్వీస్ బస్సులు సిద్దిపేట నుంచి ప్రతి రోజు ఉయదం 6.30కి అలాగే సాయంత్రం 6.20కి షోలాపూర్ బయలు దేరుతాయన్నారు. షోలాపూర్ నుంచి సిద్దిపేటకు ఉదయం 7.30 అలాగే రాత్రి 10 గంటలకు బయలు దేరుతాయన్నారు. షోలాపూర్ వెళ్లే బస్సులు అన్‌లైన్ ద్వారా వెబ్ సైటులో టిక్కెట్లు బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, అర్టీఏ సభ్యులు ఇర్షద్‌హుస్సేన్, అర్టీసి అర్ఎం సుదర్శన్, డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షోలాపూర్ డీలక్స్ సర్వీసు బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు



వాహనదారులకు హెల్మెట్లను అందిస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : ఎస్పీ

**పెద్దశంకరంపేట, మే3 ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో రక్షణగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. బుధవారం కోలపల్లి టోల్ ప్లాజా వద్ద క్యాబ్ హవేస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనదారులకు ఉచిత హెల్మెట్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అధిక మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లనే సంభవి స్తున్నాయని తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో 50 మంది హత్యకు గురై చనిపోగా, రోడ్డు ప్రమాదాల్లో మాత్రం దానికి 5 రెట్లు ఎక్కువగా 256 మంది మరణించారని గుర్తు చేశారు. ద్వి చక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఆమె సూచించారు. అదేవిధంగా అతివేగం, త్రిబుల్ డ్రైవింగ్ ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని పేర్కొన్నారు. వాహనదారుల నిర్లక్ష్యం మూలంగానే ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబ సభ్యుల బాధలు వర్ణనా తీతం అని తెలిపారు. జాతీయ రహదారులపై వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ క్రాస్ చేయకుండా అండర్ పాస్‌లను వినియోగించుకోవాలని ఆమె సూచించారు.అనంతరం వాహనదా రులకు ఉచిత హెల్మెట్‌లను అందించారు.అల్లాదుర్గం సీఐ జార్జ్, శంకరంపేట, అల్లాదుర్గం, టేక్మాల్ ఎస్ఐలు బాలరాజు, ప్రవీ ణ్‌రెడ్డి, రమేష్, క్యాబ్ హైవేస్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్‌రెడ్డి, రీజనల్ ఇంజనీర్ విజయరాజు, ఇన్సిడెంట్ మేనేజర్ మొయినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి

## గుండ్లపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**శివ్వంపేట, మే 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండ్లపల్లిలో బుధవారం పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచి పెంజర్ల శ్రీనివాస్‌యాదవ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని, తద్వారా సరైన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. రైతులు అధైర్య పడవద్దని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మధ్య దళారులను నమ్మవద్దని వెంకట్రామిరెడ్డి సూచించారు. అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం పట్ల కేసీఆర్ ప్రభుత్వానికి సర్పంచి పెంజర్ల శ్రీనివాస్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కుమార్, వార్డు సభ్యులు సదానందం, డి.నర్సింలు, గ్రామ కమిటీ అధ్యక్షుడు యు. వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచి తాటి కిష్టయ్య, బోళ్ల సత్తయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు బాజారి మాధవి, ఉపాధ్యక్షురాలు ప్రభావతి, శ్రీనివాస్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## బాలాలయం నిర్మాణానికి శంకుస్థాపన



బాలాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, మే 3 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేటలో శ్రీరామాలయం పునర్నిర్మాణంలో భాగంగా బాలాలయం నిర్మాణానికి బుధవారం తెల్లవారుజామున ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు దంపతులు, ఎంపీపీ జంగం శ్రీనివాస్‌లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. రామాలయం పునర్నిర్మాణం కోసం సీతారాముల వారికి నిత్య పూజలు చేయడానికి ఆగమ శాస్త్ర సలహాదారుల సూచనల మేరకు ఈ బాలాలయాన్ని నిర్మిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. బాలాలయంలో సీతారాముల విగ్రహాలను ఉంచి నిత్య పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు రాగం శ్రీనివాస్, దశ్వంత్, మురళీ, పూజారులు రామన్నపంతులు తదితరులు పాల్గొన్నారు.

## నీరా కేఫ్ ప్రారంభోత్సవానికి తరలివెళ్లిన గౌడ సంఘం ప్రతినిధులు



హైదరాబాద్‌కు తరలి వెళ్లిన గౌడ సంఘం ప్రతినిధులు

**శివ్వంపేట, మే 3 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని నెక్లెస్ రోడ్డులో నెలకొల్పిన నీరా కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గంతోపాటు శివ్వంపేట మండలానికి చెందిన గౌడ సంఘం ప్రతినిధులు బుధవారం తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు దుర్గప్పగారి అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులు వై.రమణాగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మెదక్ మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ తదితరులు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భవించిన తరువాతే గౌడ సమాజానికి సరైన గుర్తింపు వచ్చిందన్నారు. అదేవిధంగా అన్ని జిల్లాలలో ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో త్వరలో నీరా కేఫ్‌లు తెరవబడతాయని వారు తెలిపారు. మొదటగా రాజధాని నగరంలో నీరా కేఫ్‌ను ప్రారంభించిన మంత్రులు హరీశ్‌రావు, కె.తారకరామారావు, శ్రీనివాస్‌గౌడ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప్పులింగాపూర్‌లో సైబర్ నేరాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ మధుసూదన్‌గౌడ్

**వెల్దుర్తి, మే 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పులింగాపూర్ గ్రామంలో ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత, బ్యాంకువివరాలు, ఓటీపీలను ఎవరికీ చెప్పకూడదన్నారు. అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయరాదని, గూగుల్‌లో కస్టమర్ కేర్ నెంబర్ వెతకరాదని, ఆయా వెబ్‌సైట్లలో మాత్రమే వెతకాలన్నారు. బహుమతులు గెలుచుకున్నారని మేయిల్స్, మెసేజ్‌లు వచ్చినట్లయితే ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దన్నారు. సైబర్ నేరానికి గురైన వ్యక్తులు వెంటనే హెల్ప్‌లై నెంబర్ 1930కు కాల్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచి భాగ్యలక్ష్మి భూపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మైసయ్య, ఆంజనేయులు, రాజయ్య,గ్రామస్థులు, పోలీసులు పాల్గొన్నారు.

## అప్పాజిపల్లిలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ

**కొల్చారం, మే 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామ శివారులో ముదరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్‌కుమార్, గ్రామ సర్పంచి చలం ఝాన్సీలక్ష్మీ యాదగిరిలు బుధవారం పురోహితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడి నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు. గుడి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచిలను ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నెల్లి కిష్టయ్య, నర్సింలు, ధన్‌రాజ్, అశోక్, గోపాల్, సంతోష్‌కుమార్, కాశీ, చలం యాదగిరి, చిట్యాల యాదయ్య, సాయిని సిద్ధిరాములు, శేఖులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతల కిషన్, ఉప సర్పంచి చింతల దేవయ్య, కన్నెబోయిన శేఖులు, కొంగోటి వీరేశం, బాగయ్యల్ల పోచయ్య, నర్సింలు, సంగమేశ్వర్, ముదిరాజ్ సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



పెద్దమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ, సర్పంచి

# సర్కార్ దవాఖానలపై ప్రజలకు నమ్మకం పెరిగింది : ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, మే 3 ప్రభాతవార్త:**

సర్కార్ దవాఖానలపై ప్రజలకు నమ్మకం పెరిగిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మనవడికి మెదక్ పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో టీకా ఇప్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఆసుపత్రులు సమస్యలకు నిలయంగా ఉండేవన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యాక సిఎం కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఆసుపత్రుల స్థాయి పెంచడంతో పాటు కోట్లాది రూపాయలు వెచ్చించి అత్యాధునిక యంత్రాలు, పరికరాలు సమకూర్చారని, డాక్టర్, స్టాఫ్ పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో ప్రత్యేకంగా అన్ని హంగులతో మాతా శిశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ఉన్న ఎంసీహెచ్‌లకు ఆదరణ బాగా పెరిగిందని, మెరుగైన వైద్య సేవలతో పాటు కేసీఆర్ కిట్ అందిస్తుండటం వల్ల వీటిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా హరీష్‌రావు బాధ్యతలు తీసుకున్న తరువాత మెదక్ జిల్లాలో ప్రభుత్వ పరంగా వైద్య సేవలు మెరుగు పరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో ఐసీయూ, డయాలసిస్ సెంటర్, డయాగ్నోసిస్ హబ్, ఆక్స ప్లాంట్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని, అన్ని రకాల చికిత్సలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మనవడికి టీకా వేయిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## నాటుసారా తరలిస్తున్న ఆరుగురు వ్యక్తుల బైండోవర్

**యాచారం, మే 3 ప్రభాతవార్త**

యాచారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్న ఆరుగురు వ్యక్తులను ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ ఎస్ఐ యాదయ్య తహసీల్దార్ సుచరిత ఎదుట బైండోవర్ చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రాన్య, రాములు, వల్లి, దరణి, లాల్‌సింగ , రామచంద్రయ్యలను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. మొదటి తప్పుగా భావించి వదిలేశారు. రెండవసారి పట్టుబడితే లక్ష రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించి వదిలేసినట్లు తెలిపారు.

## మాత శిశు ఆరోగ్య సేవలు పెంపొందించాలి

**-జిల్లా డిఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు**

**మొయినాబాద్, మే 3, ప్రభాతవార్త :**

చేవెళ్ల నియోజకవర్గంలో మాత,శిశువుల ఆరోగ్య సేవలు పెంపొందించాలని మొయినాబాద్ మండల ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రాన్ని సందర్శించి అన్నారు, బుదవారం రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్‌వో డా. వెంకటేశ్వర్‌లు, మండల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు, ఈ సందర్భంగా మెడికల్ సిబ్బందిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మాత,శిశువుల ఆరోగ్య సేవలు పెంపొందించాలని, చిన్న పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు ప్రతి ఒక్కరికి వేయాలని, వేసినవారికి రిస్క్ రాకుండా సేవలందించాలని అన్నారు, గర్భిణీలు ప్రతి ఒక్కరు ప్రభుత్వ ధవఖానలో ప్రసవము కావాలని పిలుపునిచ్చారు, ఆరోగ్య సిబ్బంది, ప్రతి ఒక్కరు డివిజన్‌లో ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందించాలని, అన్నారు, మొయినాబాద్ ఆరోగ్య కేంద్రంలోని గర్భిణీలకు ప్రతి ఒక్క టెస్టులు చేయాలని, వారికి ఎప్పటికిప్పుడు ఆరోగ్య జాగ్రతలు సూచిం చాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిదే అన్నారు, గర్భిణీలకు 7నెలలు నిండగానే జనన సలహాసూచనలు తెలుపాలన్నారు, ఎంసిహెచ్ సర్వీస్‌పైన గర్భిణీలకు 12 వారాలుకు 100శాతం రిజిస్ట్రేషన్ చేయించాలని తెలిపారు, ఈడిడి నిర్ధారించాలి, మతాశిశుకి మన ఆరోగ్య సేవాలు అందించాలి, ప్రతి ఒక్కరికి ఆరోగ్యసేవలు అందదించాలన్నారు, కార్యక్రమంలో మండల ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

**కొడంగల్,మే 3ప్రభాతవార్త**

సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం కొడంగల్ పట్టణంలోని లాల్‌దర్బా ర్‌లో మేడే ఉత్సవాలను నిర్వహించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి ఇందనూ ర్ బషీర్ ఏఐటీయూసీ జెండాను అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెట్టుబడిదారీ విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలపై చికాగో ఉద్యమ స్పూర్తితో మరో పోరాటం అవసరం అని 137వ మేడే కార్యక్రమంలో పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ,కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాల చేస్తామన్నా రు.కార్యక్రమంలో నియోజకవర్గ కార్యిదర్శి ఎండీ.మహమూద్, ఎం. రాజు,రహీం,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కొర్రెముల సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన

**ఘట్‌కేసర్ రూరల్, మే 3, ప్రభాతవార్త:**

మండలంలోని కొర్రెములలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన పూజ కార్యక్రమానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. కొర్రెముల గ్రామంలో శ్రీ లక్ష్మిజగన్ ఏసీపీ, డీసీపీలతో పా టు గ్రామ మాజీ సర్పంచ్ బైనగారి నీరజ, నాగరాజు దంపతుల ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో శ్రీసాయిబాబా ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో సాయినాథుడి విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు రెండు రోజులుగా జరుగుతున్నాయి. పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మంత్రి మల్లారెడ్డి పాల్గొని విగ్రహ ప్రతిష్టాపన, నవగ్రహ విగ్రహాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ స్వంత ఖర్చులతో గుడి నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ, డీసీపీలు గ్యార లక్ష్మీ, జగన్‌లు, మాజీ సర్పంచ్ దంపతులు నీరజ నాగరా జులు, మాజీ వైస్ ఎంపీపీ గ్యార లక్ష్మయ్య,స్థానిక సర్పంచ్ వెంకటేశ్ గౌడ్, ఉపసర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, ఎంపీటీసీ బి. వినోద, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పి.కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గ్యార రవి, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు కుర్రి ఆనంద్, యూత్ అధ్య క్షుడు మీసాల ముఖేశ్ కుమార్ పటేల్, వార్డు సభ్యులు యారుకల దుర్గారాజ్ గౌడ్, పర్నాటి బాబు, జె. స్వామి, నాయకులు మహేంద్రచారి, రమేశ్, పి. సుదర్శన్, కోళ్ల యాదగిరి, భూచారి, నగేశ్, గ్యార శ్రీకాంత్,శంకర్,మల్లేశ్, ఆకుల లక్ష్మి పాల్గొన్నారు.

## మీర్జాగూడలో కంటి వెలుగు విజయవంతం

**చేవెళ్ల, మే 3, ప్రభాతవార్త**

మీర్జాగూడలో కంటి వెలుగు పథకం విజయవంతంగా ముగిసిందని మీర్జాగూడ సర్పంచ్ బీమయ్య అన్నారు. బుదవారం చేవెళ్ల మండలం మిర్జాగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు పథకంను ముగింపు కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ బీమయ్యను, వైద్య సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీర్జాగూడ సర్పంచ్ బీమయ్య మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇక్కరు కంటి వెలుగులో ఉచితంగా చికిత్సలు చేసుకున్నార న్నారు. ఉచితంగా పెదలకు కంటి పరిక్షలను చేసి కంటి అద్దాలను అందజేసిం దన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడా కంటి పరీక్షలను చేసుకుని మందు లను తీసుకున్నారన్నారు. గ్రామంలో నిర్వహించిన కంటివెలుగుకు విశేషస్పం దన లబించిందన్నారు. పరీక్షలు చేసిన తవారుత అవసరమైన ప్రజలకు కంటి అద్దాలు, మందులను ప్రభుత్వం అందజేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజ ల ఇంటికి వచ్చి పరీక్షలు చేయడం అదృష్టంగా బావించాలన్నారు.కంటి వెలుగు ను సద్వినియోగం చేసుకుని లబ్దిపోందాలన్నారు. ఈ కార్యక్రమంలో అప్తా ల్‌మోలోజిస్ట్ డాక్టర్ సంగీత, డాక్టర్ అబ్దుల్ అతిక్, డిఇఓ శివరాజు, ఎఎన్ఎం సత్యమ్మ, అశా వర్కర్‌లు లక్ష్మి, మాలతీ, ప్రమీలా, గీత పాల్గొన్నారు.

## విద్యతోపాటు ఆటపాటలపై ఆసక్తి పెంపొందించుకోవాలి : సుంకిరెడ్డి

**ఆమనగల్లు, మే03, ప్రభాతవార్త:**

విద్యార్థులు విద్యతోపాటు ఆటపాటలు, ఇతర రంగాలపై ఆసక్తి పెంపొందించుకుని వాటిలో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అనేక రంగాలు విశ్వవ్యాప్తి ఖ్యాతిని సాధించి పెడుతున్నాయని, ఆయా రంగాలలో మంచి పట్టు సాధిస్తే వ్యక్తిగత ప్రయోజనంతోపాటు పేరు ప్రఖ్యాతలు సొంతం చేసుకోవచ్చని ఆయన వివరించారు. ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రముఖ పర్యాటక క్షేత్రం అయ్యసాగరం అటవీ క్షేత్రంలో ఐక్యత ఫౌండేషన్, వందేమాతరం ఫౌండేషన్; శృతిలయ కల్చరల్ అకాడ మీ సంయుక్త ఆధ్వర్యంలో సంగీత నృత్య వేసవి శిక్షణ తరగతుల శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మాధవరెడ్డి, సంఘ సేవకులు పాపిశెట్టి రాముతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను సుంకిరెడ్డి ప్రారంభించారు. అనంతరం శృతిలయ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక చైర్మన్ దార్ల చిత్త రంజన్‌దాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చిన్నతనం నుండే వివిధరంగాలలో ఆసక్తి కనబర్చి వాటిలో ప్రావిణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. శిబిరంలో నృత్య శిక్షణతోపాటు యోగా, దేశభక్తి, నైతిక విలువలు, జీవిత నైపుణ్యాలు, ఆటలు, సంగీతంపై ప్రత్యేక శిక్షణను ఇస్తున్నట్లు చిత్తరంజన్‌దాస్ పేర్కొన్నారు. శిక్షణ తరగతులు 35రోజుల పాటు కొనసాగుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు బట్టు నర్సిరెడ్డి, పాపిశెట్టి రాము, అకాడమీ సభ్యురాలు ధనలక్ష్మి, వెం కటేశ్, రజిత, సునీత, పద్మకిషోర్, రవికాంత్, సాహితీ రాధిక ఉన్నారు.

## హెల్మెట్ వాడకంతో ప్రాణాలు కాపాడుకోవచ్చు : ఎస్సై

**బొంరాస్‌పేట్,మే 3ప్రభాతవార్త**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకంతో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకోవచ్చని ఎస్సై శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తుంకిమెట్లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెల్మెట్‌ల వాడకంపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ఇటీవలే జరుగుతున్న రోడ్డుచ ప్రమాదాల్లో హెల్మెట్ ధరించక పోవడంతోనే మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. ఇందుకుగాను ప్రతి ద్విచక్ర వాహనదారుడు ప్రయాణం చేసే సమయంలో విధిగా హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులే పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాయడం తగదు

**-బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య**

**కొడంగల్,మే 3ప్రభాతవార్త**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మిక చట్టాలను కాలరాస్తుందని బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య విమర్శిం చారు.ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడే వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం ముందు మేడే జెండాను అవిష్క రించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన బీహెచ్‌ఈఎల్,విశాఖ స్టీల్,అర్డినెన్స్ ఫ్యాక్టరీ ,హెచ్‌సీఎల్, టెలికాం,రైల్వే తదితర ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా మోడీ మిత్రులైన అదాని, అంబానీలకు కట్టబెడుతున్నాడని,దీని మూలంగా లక్షలాది మంది కార్మికులు బజారున పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణాలో సిఎం కేసీఆర్ వివిధ ప్రభుత్వ రంగాల్లోని ఉద్యోగులు,కార్మకులకు జీతాలు పెంచి అండగా నిలిచారని కొనియాడారు. తెలంగాణా ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులని రెగ్యులరైజ్ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వివిధరంగాల్లోని కార్మికులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బీఆర్‌టియు) అండగా నిలిచిందని గుర్తు చేశారు.కార్యక్రమంలో తెలంగాణా గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పి.బాల్‌రాజ్, తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు పి.మంజుల మాట్లాడుతూ... తెలంగానా ప్రభుత్వం ఆశా,అంగన్‌వాడీ, గ్రామపంచాయతీ, మున్సి పల్ ఉద్యోగులు ఇతరాత్ర రంగాల కార్మికులకు జీతాలు పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.కార్యక్రమంలో నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాల్లోని ఆశాలు, అంగన్‌వాడీ తదితర రంగాల కార్మికులు నర్సమ్మ, శశికళ, మంగమ్మ, సుజాత, ఇందిరా, సులోచన, అనిత, మంజుల, నాగమణి, రాములు, వెంకటయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెపిఎస్‌ల డిమాండ్లను పరిష్కరించాలి

**పెద్దేముల్, మే 3, ప్రభాతవార్త:**

నాలుగు సంవత్సరాలుగా పలు అభివృద్ధి పనులకు కృషిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యాదర్శులను ప్రభుత్వం ఇంతవరకు రెగ్యుల రైజ్ చేయకపోవడం సిగ్గుచేటని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొం డాపురం గోపాల్ ఆరోపించారు. బుదవారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిర్వహి స్తున్న నిరవధిక సమ్మెకు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండాపూరం గోపాల్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు వారిధిగా నిలుస్తున్న పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెపిఎస్‌లు గోపాల్, మహేష్, అర్చన, సంధ్య, రమేష్, చంద్రశేఖర్, ఆనంద్, నర్సింహారెడ్డి, స్నేహలత, వాణి, అరుణ, సుశీల, ఇంద్రజ, హేమలత, క్రిష్ణ, మునిరొద్దిన్, రాజు, శ్రవన్‌కుమార్, నరేష్,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

**- ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు**

**- సిఐ రాజేందర్‌రెడ్డి**

**తాండూరు, మే 3, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని తాండూరు పట్టణ సిఐ రాజేందర్‌రెడ్డి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రాంగ్ రూట్ మార్గాలలో నిబంధనలు విధించారు. పట్టణం లోని ప్రధాన కూడళ్లలో వాహనదారులు వన్‌వేలో వెళ్లేందుకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివార ణకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. యువత ద్విచక్ర వాహనాలపై తలకు హెల్మెట్ లేకుండా ప్రమాదాల బారినపడి తీవ్రగాయాలై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని రాజీవ్‌గృహకల్ప రోడ్డు మార్గంలో ఓ యువకుడు రాంగ్‌రూట్‌లో వెళ్లి ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.




రాంగ్‌రూట్‌లో వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేస్తున్న పోలీసులు

ఇప్పటికైనా వాహనదారులు రాంగ్‌రూట్‌లో వెళ్లరాదని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తలకు హెల్మెట్ ధరించాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ అబ్దుల్ రవూఫ్, సిబ్బంది ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, మే 3 ప్రభాతవార్త:** నలుగురు పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఎనగండ్ల గ్రామానికి చెందిన మన్నె వెంకటమ్మ, శంకర్ దంపతుల కుమార్తె సంధ్య, కోనాపూర్ గ్రామానికి చెందిన మారెల్లి లక్ష్మీ, శేఖులు దంపతుల కుమార్తె భవాని వివాహానికి, అచ్చెనపల్లి తండాకు చెందిన పూరిబాయి, రవీందర్ దంపతుల కుమార్తె ఐశ్వర్య, రాంపూర్ గ్రామానికి చెందిన నెల్లి పోచయ్య, జయరాములు దంపతుల కుమార్తె ప్రసన్నల వివాహానికి బీజేపీ నాయకులు పుస్తె మెట్టెలను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెల అందజేత

**చిన్నశంకరంపేట, మే 3, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన నరసమ్మ, అలాగే సూరారం గ్రామానికి చెందిన మురళిల కుమార్తె నవ్య వివాహాలు బుధవారం జరుగగా మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ రావు పుస్తెలు,మెట్టెలు పంపగా సర్పంచి రాజిరెడ్డి వారికి అందించారు.

## సిపిఐ జాతీయ కార్యదర్శికి సన్మానం

జహీరాబాద్, మే 3, ప్రభాతవార్త: సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణను బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్ ఘనంగా సన్మానించారు. బుధవారం ఓ ముగింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు జహీరాబాద్ వచ్చిన నారాయణను తన నివాస గృహానికి ఆహ్వానించి నారాయణతో పాటు సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఈటె నరసింహంలను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ తదితరులు ఉన్నారు.

## 6వ రోజుకు చేరుకున్న కార్యదర్శుల సమ్మె

జహీరాబాద్, మే 3, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిర్వహిస్తున్న సమ్మె బుధవారంతో 6వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కార్యదర్శులు శాంతి యుత నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## హెల్మెట్ భారం కాదు..భరోసా

**-ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన**

**ధారూర్ మే3,ప్రభాతవార్త :**

ఉరుకులు...పరుగులు జీవితంలో వేగానికి ఉన్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించక తప్పడం లేదని ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు.ధారూర్ మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...ద్విచక్ర వాహనాలదారులు బయటకు వస్తే కచ్చితంగా హెల్మెంట్ ధరించాలని,అనుకోని ప్రమాదం ఏర్పడినప్పుడు హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడుతుందని వాహనదారులకు అవగా హన కల్పించారు.హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రెడ్యనాయక్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

**కొత్తూర్, మే 3, ప్రభాతవార్త :**

కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే భజరంగ్‌దళ్ సంస్థని నిషేదిస్తామని, భజరంగ్‌దళ్ సంస్థని పీఎఫ్ఐతో పోల్చడాన్ని ఖండిస్తూ భజరంగ్‌దళ్ తెలంగాణ, విశ్వహిందూ పరిషత్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం కొత్తూ ర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్ మండల సంయోజ క్ శివకుమార్ చారి మాట్లాడుతూ.... కర్ణాటక ఎన్నికల్లో భజ రంగ్‌దళ్‌ను నిషేదిస్తామనడం అవివేకమని, భజరంగ్‌దళ్ సంస్థ హిందువులతో మమేకమై హిందువుల గురించి పోరాడే సంస్థగా వర్ణించారు. ఈకార్యక్రమంలో శేఖర్‌గౌడ్, నరేష్‌చారి, హర్షయా దవ్, రవితేజ, ప్రవీణ్, ఆశిష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియామకాలు చెల్లవు

**కొత్తూర్, మే 03, ప్రభాతవార్త :**

త్వరలో గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ, మండల కమిటీలు, తాలుక కార్యవర్గాన్ని కొత్తూర్ పురపాలికకు చెందిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.... షాద్‌నగర్ నియోజకవర్గంలో తమకు సమాచారం లేకుండా కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన కొంతమంది నాయకులతో కలిసి నా పరిధిలోని ఎస్సీ సెల్ గ్రామ, మండల కమిటీలను కొం తమంది నాయకులు ప్రకటిస్తున్నారు. ఇది తనను ఒక దళిత నాయకుడిగా అవమానించారని షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్ తెలిపారు. వారు నియమించిన కమిటీలు చెల్లవని, తాను త్వరలో నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో పర్యటించి నూతన గ్రామ, మండల కమిటీలతో పాటు నియోజకవర్గ కమిటీ కార్యవర్గాన్ని నియమిస్తామన్నారు. కొంతమంది నాయకులు పార్టీలోకి కొత్తగా వచ్చిన వారి తో కలిసి పనిగట్టుకుని పార్టీని నాశనం చేయ్యాలని ఉద్దేశ్యంతో ఇలాంటి నియమాకలను ఇష్టానుసారంగా నియమిస్తున్నారని, ఇలాంటి వారిపై అధిష్టానంకి ఫిర్యాదు చేస్తానన్నారు.

### భరోసా సెంటర్‌లో పనిచేయుటానికి అభ్యర్థులు కావాలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లా పోలీస్ కార్యాలయంలోని భరోసా సెంటర్‌లో కాంట్రాక్టు పద్దతిపై పని చేయుట కు రెండు ఖాళీలు ఉన్నాయి.అందుకు అర్హత గల ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు జిల్లా పోలీస్ కార్యాలయం నందు తేది 15 సాయంత్రం 5గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.

## కొర్రెముల మత్స్యకార్మిక సహకార సంఘం అధ్యక్షుడిగా వేణుగోపాల్

**ఘట్‌కేసర్ రూరల్, మే 3, ప్రభాతవార్త:**

మండలంలోని కొర్రెముల గ్రామ మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఊదారి వేణుగోపాల్ ముదిరాజ్ ఎన్నికైన ట్లు జిల్లా కో ఆపరేటివ్ అధికారి కె. చంద్రశేఖర్ తెలిపారు. కొర్రె ముల గ్రామంలో బుధవారం గ్రామ మత్స్య కార్మిక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు జిల్లా కో ఆపరేటివ్ అధికారి పేర్కొన్నారు. కొర్రెముల గ్రామ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఊదారి వేణుగోపాల్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా కందుల రాజు ముదిరాజ్, కార్యద ర్శిగా ఉడుగుల సత్యనారాయణ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు గా ఊదారి వెంకటేశ్, ఉడుగుల బాలరాజ్, ఎం. ఆంజనేయు లు, పసులాది రాములు, దంతు నర్సింహ, గట్టం వేణుగోపాల్ బీఆర్ఎస్ మండల నాయకులు ఊదారి బాబురావు తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## బాల్య వివాహం నిలిపివేత

**-తల్లిదండ్రులకు కౌన్సిలింగ్**

**ధారూర్ మే 3, ప్రభాతవార్త :** ధారూర్ మండలం అంతారం గ్రా మంలో బాల్య వివాహాన్ని చైల్డ్‌లైన్ అధికారులు,పోలీసులు అడ్డుకున్నారు. బాల్య వివాహం చేయడం నేరమని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. బాల్య వివాహం చేయడం వల్ల మాతృమరణాలతో పాటు శిశు మరణాలు సంభవిస్తాయన్నారు. 18 ఏళ్ల నిండకుండా వివాహం చేస్తే బాలిక తల్లిదండ్రులు, పెండ్లి కుమారుడు ,తల్లిదండ్రులకు శిక్ష తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ అధికారులు,పోలీసులు పాల్గొన్నారు.

### విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**తాండూరు, మే 3, ప్రభాతవార్త :**

విద్యార్థులు చదువుతో పాటు నైపు ణ్యాన్ని పెంపొందించుకోవాలని తాండూరు పట్టణంలోని క్రిష్ణవైణి కాన్సె ప్ట్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ అన్నారు. బుధవారం పట్ట ణంలోని కేవిసిఎస్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ క్యాంపుకు విద్యర్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశాంత్ మాటాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఎప్పుడు చదువుతో కుస్తీ పడకుండా వేసివి సెలవుల్లో వారి నైపుణ్యాలను మెరుగుపర్చే విధంగా సమ్మర్ క్యాంపులు దోహదపడతాయని అన్నారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు గణితం, ఎల్లా, క్యాలిగ్రఫీ, ఆర్ట్స్ ఆండ్ క్రాఫ్ట్, డ్రాయింగ్, పేయింటింగ్, కోడింగ్, స్కేట్స్, బ్యాడ్మింటన్ వంటి విభాగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతందని వివరించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఈ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సతీష్, ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి

## గూడెంలో బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు

**బెజ్జంకి, మే 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. గ్రామస్తుల అధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించగా ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం నాయకులు ద్యావ శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యే రసమయిని శాలువాతో సత్కరించారు. అయన వెంట నాయకులు మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## గౌడన్నలకు భరోసా గీత బీమా

**టి.గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్**


సిఎం కెసిఆర్, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతు బీమా అమలు చేస్తున్న తీరులోనే కల్లుగీత కార్మికులకు గీత బీమా అమలు చేయడంతో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె బాలకిషన్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సిద్ది పేటలోని పాపన్నగౌడ్ చౌరస్తాలో సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. కల్లుగీస్తూ ప్రమాదంలో ప్రాణాలను కోల్పోతే గీత కార్మికుని కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయాన్ని నేరుగా వారిఖాతాలో జమ అయ్యేలా ప్రభు త్వం చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గడ్డమీది యాదగిరిగౌడ్, ముంద్రాతి రాజుగౌడ్, మంచిల్ల శ్రీనివాస్‌గౌడ్, రామంచ మల్లేశంగౌడ్, గుర్రం బాలరాజుగౌడ్, బొల్లం అంజయ్యగౌడ్, గుర్రం మహేష్‌గౌడ్, మంతూరి బాలకిషన్‌గౌడ్, పుల్లూరి హరీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గద్దె నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు**


మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు

**సిద్దిపేట రూరల్, మే 3, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని కాంచీట్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ జెండా గద్దె ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్ (అత్తు) మున్సిపల్ కమిషనర్ సంపత్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సి పల్ అధికారులు వెంటను గద్దె నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని, ఇవ్వకున్న గద్దె నిర్మాణం చేపడుతామన్నారు. కాంచీట్‌చౌరస్తాలో బిఆర్ఎస్ గద్దె నిర్మిం చారని వారికి ఇచ్చినట్లే తమకు అనుమతి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గాయసుద్దీన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సిఎం కెసిఆర్


ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మే 3 (ప్రభాతవార్త):** ప్రజ్ఞాపూర్ ప్రజల చిరకాలవాంఛ అయిన బస్టాండ్ నిర్మాణానికి సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు ఇచ్చిన హామీ నిల బెట్టుకున్నారని తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి లోని ప్రజ్ఞాపూర్ చౌరస్తావద్ద నూతన బస్టాండ్ నిర్మాణానికి ఆయన మున్సి పల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళితో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ బస్టాండ్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. బస్టాండ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయా లని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు పంబాల అర్చనశివకుమార్, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, ఉప్పల మెట్టయ్య, బొగ్గుల చందు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యూత్ అధ్య క్షుడు గడియారం స్వామిచారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు సయ్యద్ మతీన్, కుర్రె లక్ష్మి సాయిరెడ్డి, 4వ వార్డు అధ్యక్షుడు ఎక్కల్‌దేవ్ కనకయ్య, సుధాకర్, గుండు చంద్రశేఖర్, పోచయ్య, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్**

**గజ్వేల్, మే 3 (ప్రభాతవార్త):** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం అహ్మదీపూర్, సింగాటం గ్రామాల్లో, గజ్వేల్ మార్కెట్‌లో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి ఎకరానికి రూ.5వేలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఎంపిపి అమరావతి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, స్థానిక కౌన్సిలర్లు శ్రీనివాస్, వైస్ ఎంపిపి కృష్ణగౌడ్, ఏఎంసి కార్యదర్శి జాన్‌వెస్లీ, నాగరాజు, ఏపిఎం యాదగిరి, మతీన్, భాస్కర్‌రెడ్డి, మల్లేశం, ప్రవీణ్, మధుసూదన్‌రెడ్డి, రమేష్‌గౌడ్, అహ్మద్, నిజామొద్దీన్, బుచ్చిరెడ్డి, సాయి రెడ్డి, భూమయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


గజ్వేల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# రైతుల సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయం

**పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల ఆర్థిక సహాయం**

**మంత్రి హరీష్‌రావు**


మహిళా రైతులతో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ముం దుకు సాగుతున్నారని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామని చెప్పారు. అలాగే తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలుచేస్తామని రైతులు అధైర్యపడొద్దని ఆయన తెలిపారు. జిల్లాకేంద్రంలోని పత్తి మార్కెట్ యార్డు లో బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డితో కలిసి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రైతులను, మహిళ రైతు లను ఆప్యాయంగా పలకరిస్తూ అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామూలు ధాన్యానికి చెల్లించే ధరనే తడిసిన ధాన్యానికి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. వ్యవసాయాన్ని కాపాడుతూ రైతుల కష్టాల్లో భాగ స్వామ్యం పంచుకోవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా ఒకే ఒక్కడు సిఎం కెసిఆర్ రైతుల కోసం అలోచన చేస్తు న్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాళ్ల వానతో ధాన్యం పాడైందని మంత్రికి రైతులు, మహిళా రైతులు గోడు వెల్లబోసుకున్నారు. రైతులు ఎవరూ అధైర్యపడొద్దు సిఎం అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సివిల్ సప్లై జిల్లా అధికారి బ్రహ్మారావు తదితరులు ఉన్నారు.


ఆలయంలో హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

## ఘనంగా నాచగిరీషుని జయంతి ఉత్సవాలు

**వర్గల్, మే 3 (ప్రభాతవార్త):** నాచగిరి లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రంలో స్వామివారి జయంతి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం యాగశాల ప్రవేశం, మూర్తికుంభ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్ర హవన ములు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహ ణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న జయంతి మహో త్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం : ఎంపిపి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి మాణిక్యరెడ్డి

**చిన్నకోడూరు, మే 3, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. మండలపరిధిలోని కస్తూరుపల్లిలో పిఏసిఎస్ గంగాపూర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించి మాట్లాడారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధరను అందిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అందోళన చెందొద్దన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఖచ్చితంగా అదుకుంటుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరను పొందాలన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు, సర్పంచ్ పద్మ స్వామి యాదవ్, ఎంపిటిసి పద్మ మల్లేశంగౌడ్, ఉమ్మడి జిల్లా గొర్రె కాపారుల సహకార సంఘం చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ ములకల కుంటయ్య, రైతులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు బిజెపి మద్దతు

**మెదక్ అర్బన్, మే 3 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ వద్ద సమ్మె నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిర వధిక సమ్మెకు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీని వాస్ బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ఆ మూర్ఖత్వపు పాలనకు చరమగీతం పాడాలని, తాను కూర్చోవడానికి సచి వాలయం నిర్మించుకోగలరు కానీ, జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చడం లేదన్నారు. మూడు సంవత్సరాలకే పర్మినెంట్ చేయాల్సినటువంటి కార్యదర్శులను ఇప్పటి వరకు రెగ్యులరైజ్ చేయకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గ్రామ సచివాలయా లను మూసివేస్తూ తన రాష్ట్ర సచివాలయాన్ని 1600 కోట్లతో నిర్మించుకున్న ఈ మూర్ఖపు ముఖ్యమంత్రికి ప్రజలు త్వరలో బుద్ధి చెప్తారన్నారు. కార్య క్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మల్లేశం, రాజు, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, మే 3, ప్రభాతవార్త :** బుధవారం కుకునూరుపల్లి మండలం లోని తిప్పారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త సాయి తాత భోగి గోపయ్య నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దేవి రవీందర్ రూ॥5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట పార్టీ గ్రామ అధ్యక్షుడు కోరే చరణ్, నాయకుడు కర్ణాకర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్ణాకర్, నవీన్, ప్రశాంత్, సాయికుమార్ పాల్గొన్నారు.


ఎఐవైఎఫ్ జెండాను అవిష్కరిస్తున్న దృశ్యం

## నిరుద్యోగాన్ని అంతం చేసినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం

**ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్**

**సిద్దిపేట రూరల్, మే 3, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి వ్యక్తికి పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగావకాశాలు కల్పించి నిరు ద్యోగాన్ని అంతం చేసినప్పుడే సమాజ, దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్ వద్ద బుధవారం ఎఐవైఎఫ్ 64వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను అవిష్కరించి మాట్లాడారు. యువత నిర్లక్ష్యం దేశానికే పెను ప్రమాదం అని నిర్లక్ష్యం వీడి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైందన్నారు. 1959 మే 3న ఎఐవైఎఫ్ ఢిల్లీలో అవిర్భావించిందన్నారు. అవినీతి అంతం ఎఐవైఎఫ్ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు భృతి చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి సుధాకర్, మిట్టపల్లి నవీన్, నాయకులు ఎం.డి.హైమద్, ప్రభాకర్, సురేష్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

## ఉప్పులింగాపూర్‌లో 'కంటివెలుగు' ప్రారంభం

**వెల్దుర్తి, మే 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, సర్పంచి భాగ్యలక్ష్మీ అన్నారు. బుధవా రం ఉప్పులింగాపూర్ గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వ నివారణ కోసమే ప్రభుత్వం ఉచితంగా కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజలందరూ ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దూరపు చూపు, దగ్గరి చూపు ఉన్నవారికి ప్రభుత్వం ఉచితంగానే కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, నాయకులు ఖాజామొయినోద్దీన్, మైసయ్య, రాములుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## క్రీడాకారిణికి ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, మే 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖాజాపూర్ తండాకు చెందిన సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి కార్తికకు మాజీ ఎంపీటీసీ సభ్యుడు తుమ్మల రమేష్ రూ.5వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందించారు. కార్తీక 15 సాఫ్ట్‌బాల్ బాలికల విభాగంలో దేశంనుండి ఆడటానికి వెళ్లనుంది. రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందని తల్లితండ్రులు రాజేశ్వరి, భాస్కర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాల్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## చరవాణి లభ్యం...వినియోగదారుడికి అప్పగింత

**చిన్నశంకరంపేట, మే 3, ప్రభాతవార్త:** మండల పరిధి చందాపూర్ గ్రామానికి చెందిన బాగులు ఆరునెలల క్రితం చరవాణిని ప్రయాణిస్తున్న సమయంలో పోగొట్టుకున్నాడు. చరవాణి పోయిందని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఈఐర్ పోర్టల్ ద్వారా చరవాణిని బ్లాక్ చేసి ఫోన్ రికవరి చేసి బుధవారం బాధితునికి అందించినట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. చరవాణి పోయిన వారు తప్పనిసరిగా బిల్లు, ఐఎంఈఐ నంబరుని ఉంచుకొవాలని ఆయన సూచించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ముత్యంరెడ్డి జయంతి

**చిన్నశంకరంపేట, మే3, ప్రభాతవార్త:** మండల పరిధి కామారం గ్రామానికి చెందిన రామాయంపేట మాజీ ఎమ్మెల్యే ముత్యంరెడ్డి ద్వితీయ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కామారం గ్రామంలో ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ అంజిరెడ్డి, సర్పంచి పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు రాంచంద్రారెడ్డి, శ్రీమాన్‌రెడ్డి, రామకిష్టయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి

## చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై మంత్రికి ఫిర్యాదు

**నంగునూర్, మే 3, ప్రభాతవార్త :** నంగునూర్ చౌదు చెరువులో అక్రమ ఇంటి నిర్మాణాలపై ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు నంగునూర్ గ్రామ ముదిరాజ్, మత్స్యకారులు ఫిర్యాదు చేశారు. గ్రామ పరిధిలో నీటి వనరులతో చెరువులలో 380 కుటుంబాల మత్స్యకారులు వాసరసత్వంగా జీవనోపాధి పొందుతున్నామన్నారు. ఈ మధ్య తహసీల్దార్ కార్యాలయం పరిధిలోగల చౌదు చెరువు శిఖం భూముల్లో కొందరూ అక్రమ నిర్మాణాల కోసం పాత ఎంపిడిఓ ఆఫీసు మట్టిని తరలించి చెరువును పూడ్చి వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి అక్రమ నిర్మా ణాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రాయపోల్, మే 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొత్తొల్ల శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న విజయ్ సేవ సమితి సభ్యులు బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, ఎఫ్‌డిసి చైర్మన్ వంటెరు ప్రతాప్‌రెడ్డి కుమారుడు బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ విజయ్‌వర్ధన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమం లో ఉప సర్పంచ్ తొట శ్రీనివాస్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు నవాజ్ మీరా, యువసేన సభ్యులు బిక్షపతి, సాయిబాబా, యూసుఫ్, రామచంద్రం, దుర్గేశ్, పాండే సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలి

**మిరుదొడ్డి, మే 3, ప్రభాతవార్త:** వేసవిలో పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎర్త్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాసులాబాద్‌లో బుధవారం నిర్వహిం చిన సమ్మర్ క్యాంపులో ఎంఈఓ ప్రభుదాస్, సర్పంచ్ బాలరాజు, ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజులు అన్నారు. పిల్లలు సెల్‌ఫోన్ అధికంగా వినియోగించడం ద్వారా భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. పిల్ల లను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు. వేసవిలో పిల్లలు సెల్‌ఫోన్లకు బానిస కాకుండా తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

## సిఎం కెసిఆర్‌కు పారిశుద్ధ్య కార్మికులు రుణపడి ఉంటారు

**జెడ్‌పిటిసి పంగ మల్లేశం**


సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జెడ్‌పిటిసి పంగ మల్లేశం

**గజ్వేల్, మే 3 (ప్రభాతవార్త):** పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఒక్కరికి రూ. వెయ్యి చొప్పున వేతనాలు పెంచినందుకు గజ్వేల్ జెడ్‌పిటిసి పంగ మల్లేశం ఆధ్వర్యంలో పిడిచెడ్ గ్రామంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ పేదల కోసం, కార్మికుల కోసం, దళితుల అభ్యున్నతి కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను లక్షా 50 వేల మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. సిఎం కెసిఆర్‌కు ప్రజలందరి ఆశీర్వాదాలు ఉన్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిచెడ్ గ్రామ సర్పంచ్ శిల్ప అశోక్, ఉపసర్పంచ్ స్వామి, పసులాది రమేష్, స్వామి, రాజు, సంతోష్, రమేష్, రాములు, శివరాజు, ప్రభాకర్, శేఖర్, నర్సింహ్మారెడ్డి, రాములు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## వంటేరు విజయవర్ధన్‌రెడ్డికి సన్మానం


విజయవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**గజ్వేల్, మే 3 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం బూర్గుపల్లి గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వంటేరు విజయవర్ధన్‌రెడ్డిని గజ్వేల్ పట్టణానికి చెందిన ఆ పార్టీ నాయకులు, యాదవ సంఘం మండల అధ్య క్షుడు కొనమైన కన్నాయాదవ్, డాకని బిక్షపతి, మన్నె వెంకటేష్, మెతుకు సాయిబాబాలు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మండలం బూర్గుపల్లి సర్పంచ్ విజయవర్ధన్‌రెడ్డి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్య క్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రంలోనే బూర్గుపల్లి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత విజయవర్ధన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంచంద్రం, మెతుకు చంద్రయ్య, సుమన్, కల్యాణ్, మంగలి పాండే, యూనుస్‌ఖాన్ పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి కృషి చేస్తా : జడ్‌పిటిసి

**శివ్వంపేట, మే 3 ప్రభాతవార్త:** మండలాభివృద్ధికి కృషి చేస్తానని జెడ్పీ టీసీ పబ్బా మహేష్‌గుప్త అన్నారు. బుధవారం వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా, ఏ పార్టీకి చెందిన వారైనా ఆపదలో ఉన్నట్లు తెలిస్తే తక్ష ణమే ఆదుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గంగాయిపల్లి గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు రూ. 5 వేలు, నిత్యావసర వస్తువులు అందజేశారు. పోతలుబోగుడ గ్రామానికి చెందిన మంగలి సత్తయ్య, స్వరూప దంపతుల కుమార్తె వివాహానికి హాజరై రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అల్లీపూర్ గ్రామానికి చెందిన నింగ భిక్షపతి కూతురు అనంతికి వివాహానికి రూ. 5 వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. శివ్వంపేటకు చెందిన కమ్మరి ముత్యాలమ్మకు రూ.5వేల అందజేశారు. పిల్లుట్ల గ్రామానికి చెందిన పిల్లి మధు, సంద్ర సుధాకర్ కుటుంబాలను పరామర్శించిన మహేష్‌గుప్త 5 వేల రూపాయల చొప్పన ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు ఎంపికి ఆహ్వానం

**వర్గల్, మే 3 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని పురాతన దేవాలయం శ్రీవేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టేకులపల్లి రాంరెడ్డి బుధవారం ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ పురాతన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా ఏర్పాట్లుచేయాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది అశోక్‌రెడ్డి, నేతలు బాల్‌రెడ్డి పాల్గొన్నారు.


ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

# దళితులు అన్ని రంగాల్లో చైతన్యవంతులు కావాలి

**మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి**


కొత్తూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు

**ములుగు, మే 3 (ప్రభాతవార్త):** భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా చదువుతోపాటు అన్నిరంగాల్లో దళితులు చైతన్య వంతులు కావాలని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ములుగు మండలం కొత్తూర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం కెసిఆర్ అంబే ద్కర్‌కు సముచిత గౌరవం ఇచ్చారన్నారు. కొత్తగా నిర్మించిన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్ట డం, హైదరాబాద్ 125 అడుగుల ఎత్తయిన అంబే ద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. గ్రామంలో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి అవసరమైననిధులు మంజూరు చేస్తు న్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో సిఎం కెసిఆర్ ప్రతి ఒక్కరికి అవసరమయ్యే విధంగా సంక్షేమపథకాలు అమలుచేస్తున్నారన్నారు. దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో వంటిమా మిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నేత మహ్మద్ జుబేర్‌పాషా, జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, ఎంపిపి ఉపా ధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, రాష్ట్ర నాయకుడు సురేష్‌గౌడ్, ఎంపి టిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిటిసి బూరం పోచమ్మ, గణేష్‌యాదవ్, రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు బాలమల్లేష్, బాలకృష్ణ, దళిత సంఘం నాయకులు నల్ల శ్రీనివాస్, వీరేశం, నర్సింగరావు, స్వామి, శేఖర్, మహేష్, బాబు, అర్జున్, మండల యాదవ సంఘం నాయకులు అయిలయ్యయాదవ్, వెంకటేష్‌యాదవ్, చంద్రంయాదవ్, మండల ముది రాజ్ సంఘం అధ్యక్షుడు జోగిని రవి, ఉపసర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు వెంకటేష్‌గౌడ్, కుమార్, పెంటయ్య, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


ఎల్‌ఓసి అందజేస్తున్న చింత సాయినాథ్

## ఎల్‌ఓసి అందజేసిన చింత సాయినాథ్

**సంగారెడ్డి, మే 3, ప్రభాతవార్త:** మండలంలోని నిజాంపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు బుధవారం బిఆర్‌ఎస్ యువ నాయకులు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ ఎల్‌ఓసి చెక్కును అందచేశారు. అనారోగ్యంతో అవస్థలు పడుతున్న శ్రీనివాస్ మెరుగైన చికిత్సను కార్పోరేట్ ఆసుపత్రిలో అందుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన 1 లక్ష రూపాయల చెక్కులను బాధితుడికి అందచేశారు. ఈ సంరద్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అనారోగ్యాలకు గురైన పేదలకు ఎల్‌ఓసి అందచేస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, రైతు బంధు అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్‌రెడ్డి, నిజాంపూర్, కొల్కూర్ గ్రామాల మాజీ సర్పంచ్‌లు కరుణాకర్, మాణిక్, రాజశేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, నిజాంపూర్ గ్రామ అధ్యక్షులు రమేష్, పట్టణ యువ అధ్యక్షులు బిట్ల ప్రేమ్, రత్నాకర్‌రెఉడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సంగారెడ్డి టౌన్, మే 3, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. పట్టణ ఇన్స్‌పెక్టర్ యస్ శ్రీధర్‌రెడ్డి కథనం ప్రకారం ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తి (35-40) మృతదేహాన్ని బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందర జనరిక్ మెడికల్ స్టోర్ వద్ద పడిపోయి ఉన్నాడు. ఆసుపత్రిలో సెక్యూరిటీ ఇంచార్జిగా విధులు నిర్వహిస్తున్న జాన్ డి శాంటిస్ డ్యూటీలో చేరేందుకు వెళుతండగా గుర్తు తెలియని వ్యక్తిని గమనించి ఇతరుల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారన్నారు. ఆసుపత్రిలో చికిత్స అందుకంటూ బుధవారం తెల్లవారు జాము గుర్తు తెలియని వ్యక్తి కానరాని లోకాలకు చేరిపోయాడన్నారు. గుర్తు తెలియని వ్యక్తి నీటి రంగు లేత ఆకుపచ్చరంగు గీతలు గల చొక్కా, బ్రౌన్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడన్నారు. మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తిని గుర్తిస్తే సంగారెడ్డి టౌన్ పోలీసు ఠాణా 08455-276333, ఇన్స్‌పెక్టర్ 87126 56718కు సమాచారం అందించాలని శ్రీధర్‌రెడ్డి వివరించారు.

## వధువుకు బంగారం బహూకరణ


నూతన వధువుకు బంగారం ఉంగరాన్ని బహుకరిస్తున్న దృశ్యం

**చౌటకూరు, మే 3, ప్రభాతవార్త:** మండలంలోని శివపేట గ్రామానికి చెందిన బ్యాగరి రవి, లావణ్య దంతపుల కుమార్తె శ్రావణి వివాహం బుధవారం ఘనంగా కొనసాగింది. వివాహానికి హైజరైన అతిథులు నూతన వధువు శ్రావణికి బంగారం ఉంగరం బహుకరించి నూతన వధువరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో శివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తగడి మల్లికార్జున్‌గౌడ్, చౌటకూరు ఎస్‌సి సెల్ అధ్యక్షులు కోఏదూరు రామస్వామి, లాగల లక్ష్మి, నరసింహా రాజు, వార్డు సభ్యులు కుమ్మరి మల్లేశం, మిరాయాల శ్రీశైలం యాదవ్, బండని చంద్రయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళలో ఢిల్లీ వసంత్ పూజలు


కుంభమేళలో ఢిల్లీ వసంత్ బృందం పూజలు

**న్యాల్‌కల్, మే 3, ప్రభాతవార్త:** మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులోని మంజీరా తీరంలోని పంచవటి క్షేత్రం పరిసరాల్లో కొనసాగుతున్న మంజీర (గరుడ గంగ) కుంభమేళను సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ బుధవారం తన బృంధం సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పంచవటి క్షేత్రంలో గంగామాత, అక్షర స్వరూపిణి శ్రీ సరస్వతిమాత, జ్యోతిర్లింగాలు, సాయిబాబ, శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర, ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడి ఆలయాలను దర్శించుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పంచవటి క్షేత్రం పీఠాధిపతి, సకల మత స్థాపిన సద్గురువు కాశీనాథ్ బాబ ఆశీర్వచనలు అందుకున్నారు. కార్యక్రమంలో మాధవరెడ్డి, శ్రీధర్, మధు గాండ్ల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు తనవంతు కృషి
### సొంత డబ్బులతో గుంతలను పూడ్చిన సర్పంచ్ శ్వేతశేఖర్‌రెడ్డి


గుంతలను పూడ్చుతున్న దృశ్యం

**టేక్మాల్, మే 3 , ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోరంపల్లి, ఎలకుర్తి గ్రామ శివారులో గల రోడ్డుపై ప్రమాదకర గుంతలు ఏర్పడి వాహనచోదకులు ప్రమాదాలకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. సంబందీత అధికారులకు ఎన్నిమార్లు విన్నవించిన ఫలితం లేక పోవడంతో ఎవరో రావలి ఏదో చేయాలి అనుకోకుండా ఎలకుర్తి గ్రామసర్పంచ్, టేక్మాల్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్వేత శేఖర్‌రెడ్డి తన సొంత డబ్బులతో రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చడంతో వారిని ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు. రహదారులపై ప్రమాదకరంగా గుంతలను గుర్తించి ప్రమాదాల నివారణకు గాను ప్రతి ఒక్కరు సహాయ సహకరించాలని అన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఆలోచించకుండా తన వంతు కృషి చేయాలని సర్పంచ్‌లకు పిలుపునిచ్చారు. మనతో సాధ్యమైనంత వరకు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దామన్నారు.

**సోయా ఫెడ్‌ప్రొడక్ట్ లేబుల్‌ని చట్టబద్దంగా తీసుకున్న సుగుణ ఫుడ్స్ డెల్‌ఫ్రెజ్**

సుగుణఫుడ్స్ హౌస్ నుంచి భారతదేశంలోని ప్రముఖ ఓమ్నీ-ఛానల్ పౌల్ట్రీ బ్రాండ్ డెల్‌ఫ్రేజ్ వారి శ్రేణిలో రెడీ-టు-కుక్ రెడీ టు ఈట్ మాంస ప్రొడక్ట్‌లో స్వచ్ఛంద సోయా ఫెడ్‌ప్రొడక్ట్ లేబుల్‌ను స్వీకరించింది. సోయా యొక్క ఉన్నతమైన అమైనో యాసిడ్‌ప్రొఫైల్ అమైనో యాసడిడ్ డైజెస్టిబిలిటీ మాంసం పెరుగుదల అభివృద్ధి గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నందున సోయా మిల్స్‌తనిపించే ప్యాక్ చేసిన పౌల్ట్రీ మాంసం చేపలను గుర్తించడానికి వినియోగదారులకు సమాచారదఇఅందించడానికి సోయా ఫెడ్ ప్రొడక్ట్ లేబుల్ లక్ష్యంగా పెట్టుకుంది.


బర్దీపూర్‌లో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన దృశ్యం

## అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

**ఝరాసంగం, మే 3, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర్ గ్రామంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు, హోమాల మధ్యలో వేద బ్రాహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తి శ్రద్దలతో బుధవారం పూర్తయినాయి. ఉదయం సుప్రభాత సవే, గణపతి పూజ, గణపతి హోమం, నవగ్రహ హోమం, 11,111 శ్రీ అభయాంజనేయస్వామి గాయత్రి హవనం, అష్టదిక్పాలకులకు అవాహిక వేవులకు బలి ప్రధానం, కుస్మండ్ బలి ప్రధానం, వడ నైవేద్యం, హవనం, దర్పణములో సాధువులచే దర్శనం తదితర కార్యక్రమాలు భక్తి శ్రద్దల మధ్య కొనసాగాయి. ఈ సంద్భంగా బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వర స్వామి మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి,, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. నిజంపేటకు చెందిన కొలన్ భద్రారెడ్డి ధాన గుణ సాగరుడని, గ్రామంలో పాఠశాలకు చిన్నారులకు పార్కు, మాచునూరు గ్రామ వద్ద గ్రామానికి స్వాగత తోరణం, దత్తగిరి మహారాజ్ ఆశ్రమం వద్ద రాజగోపురం నిర్మాణం, గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణంకు 5లక్షల వరకు విరాళంగా అందించారని గుర్తు చేశారు. దాత భద్రారెడ్డికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.

## సమస్యలు పరిష్కరించాలని మేయర్‌కు వినతి


మేయర్ విజయలక్ష్మికి వినతి పత్రం అందచేస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, మే 3, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిహెచ్‌ఎంసి మేయర్ విజయలక్ష్మికి రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్పనగేష్ బుధవారం వినతి పత్రం అందచేశారు. డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్, జ్యోతి నగర్ మధ్య భాగంలో ఉన్న నాలా ఓపెన్ డ్రైన్‌ను తొలగించి నూతన బాక్స్ డ్రైన్‌ను నిర్మించాలని వినతి చేశారు. పాషా కాలనీ వద్ద మిగిలిపోయిన నాలా చుట్టూ బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరారు. పనుల నిర్మాణానికి ఎస్‌ఎన్‌డిపి ద్వార నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ వినతి చేశారు.

## నాలాను పరిశీలించిన కార్పోరేటర్ పుష్ప నగేశ్


నాలాను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్ప నగేష్

**రామచంద్రాపురం, మే 3, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని పాషా కాలనీ నుంచి రామచంద్రారెడ్డి నగర్ వరకు ఉన్న నాలాను బుధవారం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యగా డిసిల్టింగ్ (నాలా శుభ్రం చేయడం)ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో ఎవరికి వర్షం నీటితో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించామన్నారు. మయూరి నగర్, అశోక్‌నగర్, జ్యోతినగర్, కనుకుంటూ ఉన్న నాలాను వెంటనే శుభ్రం చేయాలని సూచించామన్నారు. కార్యక్రమంలో సిఎం మల్లేశ్, చాంద్, కిరణ్ గౌడ్, సంతోష, హర్ష, బసమ్మ, సికందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రైతు బంధు అధ్యక్షుల దృశ్యం

**సంగారెడ్డి, మే 3, ప్రభాతవార్త:** మండలంలోని కొల్కూర్, పెద్దాపూర్ గ్రామాల్లో బుధవారం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతు బంధు అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్‌రెడ్డి ఎంపిపి అధ్యక్షులు తొంట యాదమ్మ కిష్టయ్య, బిఆర్‌ఎస్ యువ నేత చింత సాయినాథ్‌లతో కలిసి ఆయా గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంబించి ప్రసంగించారు. రైతులు తాము పండించిన వరి పంటను మధ్య దళారులకు అమ్ముకుని ఆర్థికంగా నష్టాలకు గురికాకుండా ఉండేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు వరిని కొనుగోలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏడి మనోహర, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, కొల్కూర్ సర్పంచ్ భూపాల్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మాజీ ఎఎంసీ చైర్మన్ గడీల సుధీర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనిత, మాజీ సర్పంచ్‌లు మాణిక్యం, కరుణాకర్, సాబ్, శ్రీదేవి, డిసిఎంఎస్ అధికారి హరీష్, నంది కంది సొసైటీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పేట శ్రీనివాస్, చోటు మియా, సత్యనారాయణ, విజయభాస్కర్‌రెడ్డి, రమేష్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పుల్‌కల్, మే 3, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేట, గొంగ్లూర్ గ్రామాల్లో బుధవారం డిసిసిబి డైరెక్టర్ పల్లె సరోజ సంజీవయ్య ప్రారంభించారు. సొసైటీ ఆధ్వర్యంలో యాసంగి సీజన్‌లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతులు ప్రయోజనం అందుకుంటారని డైరెక్టర్ పల్లె సరోజ సంజీవయ్య అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను మధ్య దళారులకు అమ్ముకుని ఆర్థికంగా నష్టాలకు లోనుకాకూడదని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పోమ్ సింగ్, బిఆర్‌ఎస్ నాయకులు పల్లె సంజీవయ్య, వ్యవసాయ శాఖ జోగిపేట ఏడిఏ అరుణ, ఏఓ చైతన్య, సీఈఓ సత్యనారాయణ, సిబ్బంది దామోదర్, సాయి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిసిసిబి డైరెక్టర్ దృశ్యం

# కంటి వెలుగుకు భారీ స్పందన

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా


కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి కంటి అద్దాలు తీసుకుంటున్న వ్యక్తితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా తదితరులు

**నర్సాపూర్, మే 3.ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, ఇట్టి శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. బుదవారం నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని నారాయణపూర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన అకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సవందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లబిస్తుందని వైద్యులు నిర్వహిస్తున్న కంటి పరీక్షల తీరును. రికార్డులను. కంటి అద్దాల పంపిణీ తదితర వంటి వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేగాక కంటి పరీక్షలు చేయించుకున్నవారిని పరామర్శించి కంటి పరీక్షలు మంచిగా చేస్తున్నారా అనిఅడిగి వివరాలు తెలుసుకున్నారు. దృష్టి లోపం ఉంటే ఖచ్చితంగా కళ్ళద్దాలు ధరించాలని లేకుంటే చూపు మందగించే ప్రమాదముంటుందని అన్నారు. ప్రతి రోజు లక్ష్యం మేరకు కంటి పరీక్షలు నిర్వహించాలని ప్రిస్క్రిప్షన్ అద్దాలను ఆశా వర్కర్ల చేత అబ్దిదారులకు పంపిణీ చేయాలని వైద్యాధికారులకు సూచించారు. నియోజకవర్గ శాసన సభ్యులు ,ప్రజా ప్రతినిధుల బాగస్వామ్యంతో 41 వైద్యబృందాల ద్వార 68 రోజుల నుండి కంటి వెలుగు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 373 గ్రామ పంచాయతీలలో 65 వార్డులలో ఈ కంటి వైద్య శిభిరాలను నిర్వహించి 3 లక్షల 73 వేల358 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 10 వేల853 మందికి రీడింగ్ అద్దాలను, 33 వేల 45 యందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 25 గ్రామ పంచాయతీలలో నాలుగు మున్సిపాలిటీలలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో రెండు లక్షల 90 వేల 836 మందికి ఎలాంటి దృష్టి లోపం లేదని నిర్ధారణ అయ్యిందన్నారు. జూన్ 15 వరకు ఈ కంటి వెలుగు కార్యక్రమం కొసాగుతుందని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వార గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని గర్భిణీ మహిళలకు ఆరోగ్య లక్ష్మి క్రింద ఒక పూట బోజనం పెడుతున్నామని అన్నారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ అండన న్యూట్రీషన్ డే క్రింద మొదటి విడతలో బుధ, శనివారాల్లో అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లల ఎత్తు బరువు పరీక్షించి తీవ్ర పోషక లోపం ఉన్న పిల్లల వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉన్న పిల్లలను గుర్తించి గుడ్లు ,బాలామృతం అందిస్తున్నామని తెలిపారు. వైద్యాధికారుల సహకారంతోగర్భిణీలు, బాలింతలు, చంటి పిల్లలు, పిల్లలకు వ్యాధి నివారణ టీకాలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. వైద్యులు, సూపర్ వైజర్‌లు, ఏఎన్‌ఎంలు, సమన్వయంతోగర్భిణీలకు, పిల్లలకు ఆరోగ్య విషయంలో అన్నివిదాల సేవలు, సౌకర్యాలు అందించేలా మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెంట జిల్లా ఆరోగ్య శాఖ వైద్యాధికారి డాక్టర్ చందునాయక్, డిప్యూటీ డిఎమ్అండ్ హెచ్ఓ విజయనిర్మల, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, అంగన్‌వాడి సూపర్ వైజర్‌లు, పిహెచ్‌సి డాక్టర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## ప్రతి రైతుని సీఎం కేసిఆర్ సర్కార్ ఆదుకుంటాం

**దుబ్బాక, మే 3, ప్రభాతవార్త:** ప్రతి రైతుని సిఎం కేసీఆర్ ప్రభుత్వం ఆదుకుంటుదని ఎమ్మెల్సీ ఫారక్ హుస్సెన్ అన్నారు. బుధవారం దుబ్బాక మండల పరిధిలోని లచ్చపేట వార్డు వార్డు కౌన్సిలర్లు కురపాటి బంగారయ్య, నంద్యాల శ్రీజాశ్రీకాంత్, రామక్కపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ చింతల పద్మప్రభాకర్, రఘోత్తంపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలల్లో ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సెన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా శిలాజీనగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మాదురి శ్రీనివాస్, గంబీర్‌పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కరికె భాస్కర్, పోతారం గ్రామంలో గ్రామ సర్పంచ్ గడిల్ల జనార్ధన్ రెడ్డి, గోసాన్‌పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దొండడిలక్ష్మిల ఆధ్వర్యంలో ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, ఎంపిటిసిలు పోలబోయిన లక్ష్మినారాగౌడ్, సంగెపు శోభస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ గంజబీంకర బాలరాజు, ప్రభాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ అస్కె నర్సింలు, బిఆర్‌ఎస్ నాయకులు దొండడి తిరుపతి రెడ్డి, నర్సింలు, ఏపీయం డాకయ్య, సీఏ రాధిక, మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ కుమార్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గౌరి బాల్‌రాజు, గౌరి బాలయ్య, మల్లయ్య, రాజయ్య, అంజయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి భారీ షాక్.. ఆదరణ కోల్పోతున్న పార్టీ
### మెదక్ ఎంపి, జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి


బిఆర్‌ఎస్ కండువాలు కప్పుతున్న ఎంపి ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, మే 3, ప్రభాతవార్త:** దుబ్బాకలో బిజెపికి భారీ షాక్ తగిలింది, రోజు రోజుకు బిజెపికి ఆదరణ కరువై ఇతర పార్టీలకు వలస వెల్లుతున్నారు. ఇదే క్రమంలో బిజెపి నుండి బిఆర్‌ఎస్ పార్టీలోకి అధిక సంఖ్యలో వలసలు జరుగుతున్నాయి. ముచ్చటగా మూడో సారి కూడా తెలంగాణలో బిఆర్‌ఎస్ అధికారం చేపట్టబోతుందని, అందరం ఒకే కుటుంబ సభ్యులుగా కలసి కట్టుగా ఉంటు దుబ్బాకను అభివృద్ధి చేసుకుందామని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్‌ఎస్ అధ్య క్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చెల్లాపూర్ 2వ వార్డు కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మిసంజీవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దుబ్బాక పట్టణంలో 3వ వార్డులో వార్డుకు చెందిన ఎండి జహీంగీర్, బిజెపి ప్రధాన కార్యదర్శి చెరుకు రాకేష్, గంబీర్‌పూర్ రాజు, కొండె గోపాల్ రెడ్డి, బోట్ల మల్లయ్య, ఎల్లయ్య, చంద్రయ్య, దప్పు శ్రీనివాస్, సత్తు మహేందర్ రెడ్డి, చెరుకు సుదకర్, కంకణాల లక్ష్మి, మంజుల, ఎల్లవ్వతో పాటుగా సుమారుగా 100 మంది బిజెపి నుండి బిఆర్ ఎస్‌లోకి చేరడం జరిగింది. బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న వారికి ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి గులాబి కండువను కప్పి పార్టీలోకి ఆప్యాయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతాల రవింధర్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, ఎంపిటిసి లచ్చమ్మగారి రాంరెడ్డి, సీనియర్ నాయకులు చింతల కృష్ణ, రోట్టె రాజమౌళి పంతులు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, సంగెపు ప్రభాకర్, కోఆప్షన్ సభ్యులు ఇస్మాహిల్, బిఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


వంటావార్పు చేస్తూ నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల దృశ్యం

## వినూత్న రీతిలో కార్యదర్శుల నిరసన

**పుల్కల్, మే 3, ప్రభాతవార్త:** ప్రొబేషనరీ కాలం పూర్తియిన వారికి రెగ్యూలరైజ్ చేస్తూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జూనియర్ పంచాయితీ అధికారులు నిర్వహిస్తున్న శాంతియుత నిరవధిక సమ్మెను బుధవారం వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన పుల్కల్‌లో పురుష కార్యదర్శులు వంటా వార్పు చేస్తూ నిరసన వ్యక్తం చేయగా మహిళా కార్యదర్శులు అందమైన ముగ్గులు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. జూనియర్ పంచాయితీ క్యాదర్శుల నిరసనకు మండల సిపిఎం అధ్యక్షులు విద్యాసాగర్‌రావు మద్దతు ప్రకటించారు. ఉమ్మడి పుల్కల్ మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డులు.. మూగజీవాలకు ఆహార కేంద్రాలు
### -పట్టించుకోని అధికారులపై చర్యలేవి?

**కంగ్టి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో సుమారుగా 2లక్షల వరకు వెచ్చించి డంపింగ్ యార్డులు ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని ప్రతి ఇంట్లోని చెత్తను పంచాయితీ బాధ్యులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌లో తడి, పొడి చెత్తను వేరువేరుగా తీసుకుంటున్నారు. ఇండ్లలోని తడి,పొడి చెత్తను వేరువేరుగా అందించేందుకు పంచాయితీ బాధ్యులు ప్రతి ఇంటికి రెండేసి చెత్త డబ్బాలను సైతం పంపిణి చేసింది. పంచాయితీ బాధ్యులు నిత్యం చెత్తను ఇండ్లలో నుంచి డంపింగ్ యార్డుకు తరలిస్తూ తమ పని ముగిసిందన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. డంపింగ్ యార్డుకు చేరిన చెత్తను వేరు వేరు చేయడంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. డంపింగ్ యార్డులోని చెత్తను అలాగే వదిలేయడంతో గ్రామంలోని మూగజీవాలు డంపింగ్ యార్డులోకి చేరి చెత్తను ఆహారంగా తీసుకుంటున్నాయి. డంపింగ్ యార్డుకు చేరిన చెత్తను వేరు వేరు చేసి తడి చెత్త నుంచి ఎరువును, పొడి చెత్త నుంచి వర్మి కంపోస్టు ఎరువులను తయారు చేసుకుని పంచాయితీకి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం సూచించిన మండలంలోని పంచాయితీలు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నరని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మండలంలోని దెగుల్‌వాడి గ్రామంలో నిత్యం ఉదయం మూగజీవాలు డంపింగ్ యార్డుకు చేరి చెత్తను తినడం గ్రామంలో పరిపాటిగా మారింది. డంపింగ్ యార్డులు తడిపొడి చెత్తను వేరు చేయకపోవడం, సెగ్రిగేషన్ చేయకపోవడంతో డంపింగ్ యార్డులో ముక్కుపుటలదిరే దుర్వాసన వెదజల్లుతుండటంతో ఆటుగా గల ఇండ్ల ప్రజలు నిత్యం నరకయాతన పడకతప్పదం లేదు. మండల ఎంపిఓ, ఎంపిడిఓలు స్పందించి గ్రామాల్లోని డంపింగ్ యార్డులోని చెత్తతో సెగ్రిగేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


డంపింగ్ యార్డులో చెత్తను తింటున్న మూగజీవాల దృశ్యం

## క్వాలిటి అధికారుల నిర్లక్ష్యంతో గోదాముల్లో మూలుగుతున్న బియ్యం

**నర్సాపూర్, మే 3.ప్రభాతవార్త:** క్వాలిటీ అధికారుల నిర్లక్ష్యంలో గోదాంలో పౌరసరపరాలకు సరపరా అయ్యే బియ్యం గోదాముల్లో మూలుగుతున్నాయని దీంతో రైస్‌మిల్లర్లు అయోమయానికి గురవుతున్నారని రైస్ మిల్లర్ వ్యాపారి ఫైడి శ్రీధర్‌గుప్త పేర్కొన్నారు. బుదవారం నర్సాపూర్ మార్కెట్ యార్డులోని గోదాంలో నిల్వ ఉన్నబియ్యాన్ని ఆయన పరిశీలించారు. అంతేగాక బియ్యం లోడ్ తో వచ్చిన పది లారీలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనికీలు చేయకపోగా వారం రోజుల నుండి లారీలు పడిగాపులు కాస్తున్నాయి. ఈ సందర్భంగా రైస్‌మిల్లర్ వ్యాపారి ఫైడి శ్రీదర్‌గుప్త మాట్లాడుతూ క్వాలిటీ కంట్రోల్ అధికారులు సకాలంలో రాకపోగా బియ్యాన్ని పరీక్ష లు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుండటంతో నర్సాపూర్ గోదాంలో సుమారు 50 లారీల బియ్యం మూలుగుతున్నాయని అన్నారు. అంతేగాక బియ్యం లోడుతో వచ్చిన పది లారీలు క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరీక్ష చేయకుండా ఉండటంతో ఆ లారీలు వారం రోజుల పాటు పడిగాపులు కాస్తున్నాయని అన్నారు. దీంతో రైస్ మిల్లర్ వ్యాపారులు, లోడ్ తీసుకువచ్చిన లారీ డ్రైవర్‌లు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ అకాల వర్షాలకు ధాన్యం తడిసిన, ముక్కిపోయిన బియ్యాన్ని కూడ కొనుగోలు చేస్తామనడం సంతోషకరమైన విషయమని అన్నారు. అయితే తడిసిన, ముక్కి పోయిన ధాన్యం కొనడంతో రైస్‌మిల్లు నుండి నాణ్యత గల బియ్యం ఏవిదంగా వస్తాయని అన్నారు. దీంతో క్వాలిటీ అధికారులు బియ్యాన్ని పరీక్ష చేయవల్సిన అవసరం లేదన్నారు. ఈ విదంగా క్వాలిటీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నందున క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థను రద్దు చేయలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదాముల్లో బియ్యం ఉండటంవల్ల బియ్యాన్ని పాస్ చేయక పోవడం, నెంబర్ ఇవ్వక పోవడం వల్ల రైస్ మిల్లర్లు అనేక ఇబ్బందులు పడు తున్నా రని ఆవేదన వ్యక్తం చేవారు. ఇప్పటికైనా క్వాలిటీ కంట్రోల్ అధికారులు సకాలంలో వచ్చేసి బియ్యాన్ని పరీక్షించి పాస్ చేసి నెంబర్ ఇచ్చి పౌరసరఫ రాల గోదాములకు తరలించాలని ఫైడి శ్రీధర్‌గుప్త సూచించారు.

